www.trinetnews.com

ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 97 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు ఆదివారం నవంబర్ 08, 2026 పేజీలు:12 వెల.10/-

ఇద్దరు పిల్లలు సహా చెరువులో దూకి తల్లి ఆత్మహత్య

ఖానాపురం: వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలో విషాదం చోటుచేసుకుంది. ఓ తల్లి తన ఇద్దరు పిల్లలతో కలిసి మండలంలోని పాకాల చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను బయటకు తీశారు. మృతులను గీసుకొండ మండలం ఎల్కతుర్తి హవేలీకి చెందిన మమత, తన ఇద్దరు కుమార్తెలుగా గుర్తించారు. కుటుంబ కలహాల కారణంగానే ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక సమాచారం.

గడ్డం పెంచితే రేవంత్ కాలేరు..

– కేటీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్ ఘాటు వ్యాఖ్యలు

– వేషాలు, భాషలు మార్చినా బుద్ధి మారడం లేదని విమర్శ



- పదేళ్లలో పాలమూరుకు కేసీఆర్ చేసిందేమీ లేదని ఆరోపణ
- మేడిగడ్డ కూలడానికి కాసుల కక్కుర్తే కారణమని వ్యాఖ్య
- కాళేశ్వరంపై అసెంబ్లీలో రెండు రోజుల చర్చకు డిమాండ్
- కొడంగల్ అభివృద్ధికి మరో రూ.10 వేల కోట్ల ప్రకటన
- కొడంగల్‌ను ఎడ్యుకేషన్, ఇండస్ట్రియల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం
- ఎల్‌నినో ముప్పు నేపథ్యంలో ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతులకు సూచన

కొడంగల్, :

గడ్డం పెంచుకున్నంత మాత్రాన రేవంత్ రెడ్డి కాలేరని, పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నంత మాత్రాన నక్క పులి కాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తనను చూసి ఒకరు గడ్డం పెంచుకున్నారని, ఆయనకు గడ్డం రావడానికి 50 ఏళ్లు పట్టిందని, బుద్ధి రావడానికి ఎన్నేళ్లు పడుతుందో అంటూ పరోక్షంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. వేషాలు, భాషలు మార్చినా బుద్ధి మారనంత వరకు తెలంగాణ ప్రజలు నమ్మరని అన్నారు. ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. పాలమూరు జిల్లా అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, కాళేశ్వరం నిర్మాణం, కొడంగల్ అభివృద్ధి, ఎల్‌నినో ప్రభావంతో రానున్న కరువు పరిస్థితులపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

- పదేళ్లలో పాలమూరుకు ఒరిగిందేమీ లేదు

బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేశారని గుర్తుచేసిన సీఎం.. పాలమూరుకు ఎన్నో అవకాశాలు వచ్చినప్పటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. తెలంగాణ వస్తే పాలమూరు అభివృద్ధి చెందుతుందని ఆశించి 2009లో విఠల్‌రావును కాదని కేసీఆర్‌ను ప్రజలు పార్లమెంటుకు పంపించారని పేర్కొన్నారు.

కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్‌తో పాటు మక్తల్--కొడంగల్--నారాయణపేట ఎత్తిపోతల పథకాలు పూర్తవుతాయని ప్రజలు ఆశించారని చెప్పారు. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఉంటే ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేవని, పాలమూరు ప్రజల సాగునీటి కల నెరవేరేదని వ్యాఖ్యానించారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ పాలమూరు జిల్లాలో ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదని

మిగతాది 2లో

ధాన్యం నిల్వకు ఆధునిక సైలోలు!

- రాష్ట్రవ్యాప్తంగా 10 సైలో కేంద్రాల ఏర్పాటుకు యోచన
- ఒక్కో కేంద్రంలో లక్ష టన్నుల నిల్వ సామర్థ్యం
- మొత్తం 10 లక్షల టన్నుల ధాన్యం నిల్వకు ప్రణాళిక
- ధాన్యం శుభ్రపరిచే, ఆరబెట్టే సదుపాయాలు
- గోనె సంచుల అవసరం తగ్గించేలా ఆధునిక వ్యవస్థ
- నిల్వ నష్టాలు, నిర్వహణ ఖర్చులు తగ్గించే లక్ష్యం
- సైలోల ఏర్పాటుపై అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష



హైదరాబాద్:

రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని భద్రంగా, నాణ్యత తగ్గకుండా నిల్వ చేసేందుకు ఆధునిక సైలోల ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఇందులో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా సైలోల ఏర్పాటు సాధ్యాసాధ్యాలు, వాటి నిర్మాణానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణ విధానాలు, నిర్మాణ వ్యయం తదితర అంశాలపై మంత్రి నిపుణులు, పౌర సరఫరాల శాఖ అధికారులతో చర్చించారు.

మిగతాద్ది 2 లో

కాళేశ్వరం కట్టారు..

కూలింది కూడా కేసీఆర్ హయాంలోనే!

- రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం నిర్మాణం
- ప్రాజెక్టు కట్టింది కేసీఆరే.. కూలింది ఆయన హయాంలోనే!
- పదేళ్లలో ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదు
- పాలమూరు ప్రజలకు కేసీఆర్ అన్యాయం చేశారు
- సాగు, తాగునీటిపై కేసీఆర్‌కు చిత్తశుద్ధి లేదు
- ఎస్ఎల్‌బీసీని నిర్లక్ష్యం చేశారు
- కాంగ్రెస్ అధికారంలో ఉంటే పాలమూరు అభివృద్ధి చెందేది: రేవంత్



2లో..

హకీంపేట (వికారాబాద్ జిల్లా):
బీఆర్ఎస్ పాలనలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది కేసీఆరేనని, కాకపోతే ఆయన హయాంలోనే అది కూలిందని చెప్పారు. అనాడు పాలమూరు నుంచి కేసీఆర్‌ను ఎంపీగా ఎన్నుకున్నారని, విఠల్‌రావును కాదని పాలమూరు ప్రజలు కేసీఆర్‌ను గెలిపించారని అన్నారు.
వికారాబాద్ జిల్లాలోని హకీంపేటలో శనివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... "2014లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే పాలమూరు అభివృద్ధి చెందేది. పదేళ్లలో కేసీఆర్ ఏ ఒక్క ప్రాజెక్ట్ కూడా పూర్తి చేయలేదు. పాలమూరు ప్రజలకు కేసీఆర్ అన్యాయం చేశారు. సాగునీరు, తాగునీరు అందించాలన్న ఆలోచన కేసీఆర్ చేయలేదు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీపై కేసీఆర్ మనసు పెట్టి ఉంటే ఎప్పుడో పూర్తయ్యేది" అని రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు.

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ సంకల్పం



2 లో

- పేదల ఇళ్లలో దీపావళి వెలుగులు నింపేందుకు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి'
- లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొననున్న మంత్రి పొంగులేటి



2 లో

గంజాయి లేడీ డాన్ నీతూ భాయ్ అరెస్ట్!

- హైదరాబాద్ ఆసిఫ్‌నగర్‌లో ఈగల్ టీమ్ అదుపులోకి
- తొమ్మిదేళ్లుగా గంజాయి దందా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు
- సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే లక్ష్యంగా వ్యాపారం
- నీతూ భాయిపై 30కి పైగా కేసులు
- రెండేళ్లుగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటున్న వైనం
- అరెస్ట్ సమయంలో రూ.లక్ష నగదు స్వాధీనం
- అక్రమ సంపాదన, మనీలాండరింగ్‌పై గతంలో ఈడీ సోదాలు

నామినేటెడ్ పోస్టుల భర్తీకి కసరత్తు!

- » చైర్మన్లతో పాటు డైరెక్టర్ పోస్టులూ భర్తీ
- » పార్టీ నాయకులు, కార్యకర్తలకు పదవుల కేటాయింపు
- » నాయకుల పనితీరుపై అధిష్ఠానం ప్రత్యేక నిఘా
- » ఏఐసీసీలో పనితీరు అంచనాకు ప్రత్యేక ఏఐ వ్యవస్థ
- » పార్టీ కార్యక్రమాల నివేదికను అధిష్ఠానానికి అందజేత
- » గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై ఇంకా చర్చించలేదు
- » రెండు ఎమ్మెల్సీ స్థానాల గెలుపే లక్ష్యం: మహేష్ గౌడ్

హైదరాబాద్7:
రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు జరుగుతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ వెల్లడించారు. చైర్మన్ల పదవులతో పాటు వివిధ సంస్థల్లో డైరెక్టర్ పోస్టులను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు పదవుల కేటాయింపు అంశంపై కసరత్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.



మిగతాది 2లో



దీపావళిన యాదగిరిగుట్ట ఆలయ వేళల్లో మార్పులు

యాదగిరిగుట్ట:
దీపావళిని పురస్కరించుకొని ఈనెల 8న యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ వేళల్లో మార్పులు చేసినట్లు ఈవో భవానీశంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సింగరేణి ప్రాంతంలో డేటా సెంటర్స్

- మెరెడిత్ మెజ్లర్‌తో మాట్లాడుతున్న బుద్ధప్రకాశ్
- వెల్లడించిన అమెరికన్ కాన్సులేట్ అధికారులు
- సింగరేణి సీఎండీ బుద్ధప్రకాశ్ జ్యోతితో భేటీ

హైదరాబాద్:
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను శోధిస్తున్నామని అమెరికన్ కాన్సులేట్ అధికారులు వెల్లడించారు. తెలంగాణలో సింగరేణి ప్రాంతంలో కూడా వీటి ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామన్నారు. కీలక ఖనిజ రంగంలో సాంకేతికత, ఉమ్మడి భాగస్వామ్యం, తదితర అంశాలపై హైదరాబాద్ అమెరికన్ కాన్సులేట్‌కు చెందిన పొలిటికల్, ఎకనమిక్ చీఫ్ మెరెడిత్ మెజ్లర్ సారథ్యంలోని ఉన్నత స్థాయి అధికారుల బృందం శుక్రవారం సింగరేణి భవన్‌లో సంస్థ సీఎండీ బుద్ధప్రకాశ్ జ్యోతితో సమావేశమయ్యారు.



2లో..



2 లో

అక్రమాలకు పాల్పడే ఐవీఎఫ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ రద్దు: మంత్రి రాజనర్సింహ

హైదరాబాద్:
రాష్ట్రంలో ఐవీఎఫ్ కేంద్రాల ముసుగులో జరుగుతున్న అక్రమాలు, దోపిడీకి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడే ప్రైవేట్ ఐవీఎఫ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ శాశ్వతంగా రద్దు చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం కోఠిలోని టీజీఎంఎస్ఐడీసీలో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ సంకల్పం

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే గొప్ప సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఇల్లు అనేది కేవలం నాలుగు గోడల నిర్మాణం మాత్రమే కాదని.. ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవం, భద్రత, భరోసా కల్పించే చిరునామా అని మంత్రి పేర్కొన్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకుని, వారి సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రూపొందించిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే కార్యాచరణలో పెట్టి, అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంపై శనివారం నాడు సచివాలయంలో హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ

మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసిందని వివరించారు. విడతలవారీగా ఆర్థిక సహాయం అందిస్తూ పేద కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ లక్షలాది కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురింపజేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు కేవలం నివాసాన్ని కల్పించడమే కాకుండా వారి కుటుంబాల్లో ఆనందం, ఆత్మవిశ్వాసం, భవిష్యత్తుపై భరోసా నింపడమే ప్రభుత్వ అసలైన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అందులో భాగంగానే 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమానికి రూపకల్పన చేశామని తెలిపారు. పేదల ఇళ్లలో వెలుగులు నింపుతూ, వారి కుటుంబాలతో కలిసి పండుగ సంతోషాలను పంచుకోవాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం కామంచికల్, నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం, కూసుమంచి మండలం పాలేరులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దీపావళి వేడుకల్లో పాల్గొననున్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో

గడ్డం పెంచితేరేవంత్ కాలేరు..

మొదటిపేజీ తరువాయి

◆ కాళేశ్వరం అవినీతిపై నిలదీత

కేంద్రం జాతీయ ప్రాజెక్టు ఇస్తామని చెప్పినా పట్టించుకోకుండా ప్రాణహిత ప్రాజెక్టును పక్కనపెట్టి కాళేశ్వరం నిర్మించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పేరు మార్చి, ఊరు మార్చి, అంచనాలు మార్చారని విమర్శించారు. కాళేశ్వరం నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కూలిపోయింది కూడా వారి పాలనలోనేనని అన్నారు.

కాళేశ్వరం అవకతవకలపై తమ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశిస్తే.. ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీ ముందు మోకరిల్లి విచారణను జాప్యం చేయాలని కోరింది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఆనాడు హరీశ్‌రావు తనను కాళేశ్వరరావుగా పొగిడించుకున్నారని, ఇప్పుడు మేడిగడ్డ పేరు ప్రస్తావిస్తే ఎందుకు భయపడుతున్నారని నిలదీశారు. కన్నెపల్లి పంప్‌హౌస్‌ల నుంచి నీళ్లు ఎత్తాలని మాట్లాడుతున్నారని, మూడు పంపులు ఏకకాలంలో పనిచేస్తేనే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుతుందని పేర్కొన్నారు. మేడిగడ్డ కూలిపోవడానికి కాసుల కక్కుర్తే కారణమని ఆరోపించారు. ప్రస్తుత కరువు పరిస్థితుల్లో కాళేశ్వరం నుంచి చుక్క నీరు కూడా అందించలేని దుస్థితి నెలకొందన్నారు.

◆ కాళేశ్వరంపై రెండు రోజుల చర్చకు అనుమతివ్వాలి

కాళేశ్వరం, గోదావరి జలాలు, ఎల్‌నినో ప్రభావంపై శాసనసభలో రెండు రోజుల పాటు చర్చించేందుకు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను ముఖ్యమంత్రి కోరారు. కేసీఆర్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులంతా సభకు రావాలని, చర్చలో వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు.

దేవాదుల ప్రాజెక్టు ద్వారా సమ్మక్క సారలమ్మ ప్రాంతం నుంచి గోదావరి జలాలను తరలించి సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లా రైతులకు నీరందిస్తున్నామని వివరించారు. తుపాకులగూడెం వద్ద దేవాదుల ప్రాజెక్టుతో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు.

◆ కొడంగల్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు

పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ కొడంగల్‌కు ఏం చేశారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కృష్ణా రైల్వే లైన్‌ను అడ్డుకున్నారని, సిమెంట్ ఫ్యాక్టరీలు రాకుండా చేశారని ఆరోపించారు. ఈ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు, విద్యా అవకాశాలు కల్పించలేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మక్తల్--నారాయణపేట ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేసిందని తెలిపారు. గతంలో భూసేకరణ పరిహారం ఎకరానికి రూ.2 లక్షలు కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం రైతులకు ఎకరానికి రూ.20 లక్షలు చెల్లించిందని చెప్పారు.

కొడంగల్‌ను దేశంలోనే అభివృద్ధికి ఆదర్శంగా నిలిపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్ విమానాశ్రయం నుంచి కవచర్ల ఇండస్ట్రియల్ పార్క్ వరకు పారిశ్రామిక అభివృద్ధి విస్తరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా, రేర్ ఎడ్యుకేషన్ హబ్, రేర్ ఇండస్ట్రియల్ పార్క్‌లను అభివృద్ధి చేస్తామని తెలిపారు. తాండూరు పప్పును ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయిలో ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని, మరో రూ.10 వేల కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించబోతున్నామని ప్రకటించారు. రాజకీయాలకు అతీతంగా మూడేళ్లలో కొడంగల్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

◆ ఎల్‌నినో కరువుపై రైతులకు హెచ్చరిక

రానున్న ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ముఖ్యమంత్రి రైతులను అప్రమత్తం చేశారు. రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. ప్రభుత్వం రైతుల మేలు కోరుతోందని, వారికి అండగా నిలిచేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. బావ, బామ్మర్దులు చెప్పే మాటలు విని నష్టపోవద్దని, జాగ్రత్తగా ఆలోచించి పంటలు వేసుకోవాలని హితవు పలికారు. సంక్రాంతి తర్వాత ప్రజాబలం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి వచ్చి ప్రజలను కలుస్తానని వెల్లడించారు. ఎల్‌నినో కరువును అందరూ కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. చివరిగా కొడంగల్ ప్రజలతో తనకున్న అనుబంధాన్ని ప్రస్తావిస్తూ.. తనకు ప్రజల అభిమానం కంటే గొప్ప బలం మరొకటి లేదన్నారు. అందరికీ రేపు దీపావళి అయితే కొడంగల్ ప్రజలకు ఇవాళే దీపావళి వచ్చిందని వ్యాఖ్యానించారు. రాజకీయాలకు అతీతంగా కొడంగల్‌ను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిస్తూ తన ప్రసంగాన్ని

ఎమర్జెన్సీ నిర్ణయం పొరపాటే - సోనియా

దేశంలో అత్యయిక స్థితి విధించిన ఘటనకు సంబంధించి కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమర్జెన్సీ విధించాలనే నిర్ణయం ఓ పొరపాటు అని అన్నారు. తన అత్తగారు, నాటి ప్రధాని ఇందిరా గాంధీ కూడా ఇదే భావించి ఉండవచ్చని అనుకుంటున్నట్లు చెప్పారు. తన ఆత్మకథ పుస్తక రూపంలో త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో ఓ బ్రిటిష్ దినపత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆమె ఆసక్తికర విషయాలు వెల్లడించారు. సంజయ్ గాంధీని అదుపులో ఉంచి ఉంటే, ఎమర్జెన్సీ విధించిన తర్వాత జరిగిన నష్టంలో చాలావరకు నివారించి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు.

"ఎమర్జెన్సీ విధించడం పొరపాటే. ఇందిర కూడా అదేవిధంగా భావించారు. ఎమర్జెన్సీ నిర్ణయంపై కుటుంబంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. దీనిని రాజీవ్ గాంధీ కూడా వ్యతిరేకించారు. వచ్చే ఎన్నికల వరకు వేచి ఉండాలని తన తల్లికి చెప్పినప్పటికీ.. ఆమె చిన్న కుమారుడు సంజయ్ మాత్రం పట్టుబట్టారు.



ప్రతిపక్షం తన తల్లిని నాశనం చేస్తుందని, వారిని కట్టడి చేయాలని ఓ రోజు ఫ్యామిలీ డిన్నర్‌లో వాదించారు.

రాజీవ్ తన తల్లిని నిలదీయడానికి ప్రయత్నించగా.. ఆమె వినడానికి నిరాకరించారు. ఈ విషయం కుటుంబంలో కూడా ఉద్రిక్తతలను పెంచింది. సంజయ్‌ను అదుపులో పెట్టి ఉంటే.. ఆ తర్వాత జరిగిన నష్టంలో చాలావరకు నివారించి ఉండేవారు. వాస్తవానికి ఇందిర ఓ ప్రజాస్వామ్యవాది అని భావిస్తా. ఇలా చెప్తే చాలా మంది నవ్వుతారని తెలుసు. కానీ, నాటి ఎమర్జెన్సీ సమయంలో ఆమె ఏమాత్రం సౌకర్యంగా లేరని చెప్పగలను. ఆ భారం ఆమెపై చాలా ఎక్కువగా ఉండేదని అనుకుంటున్నా" అని సోనియా గాంధీ పేర్కొన్నారు.

ది హిందూకు ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ సోనియా గాంధీ ఈ తరహా వ్యాఖ్యలే చేశారు. కేవలం సంజయ్ నుంచే కాకుండా సీనియర్ల నుంచి ఇందిరా గాంధీపై ఒత్తిడి ఉండేదన్నారు. ఆమె చుట్టూ ఉండే వాళ్లలో రాజీవ్ మాదిరిగా భిన్నంగా ఆలోచించేవారు తక్కువగా ఉండేవారని చెప్పారు. క్రమంగా ఆమె స్వయంగా పరిస్థితిని అర్థం చేసుకొని వాటిని చక్కదిద్దినట్లు వివరించారు. ఎమర్జెన్సీ విధించిన తర్వాతే అసలేం జరుగుతుందో తనకు అర్థమైందని.. ప్రజాస్వామ్య హక్కులు కట్టడి చేయడం, హెబియస్ కార్పస్ నిలిపివేయడం వంటివి జరిగాయన్నారు. కానీ, అది రాజ్యాంగబద్ధంగానే జరిగిందని సోనియా గాంధీ స్పష్టం చేశారు.

దీపావళిన యాదగిరిగుట్ట ఆలయ వేళల్లో మార్పులు

మొదటిపేజీ తరువాయి



ఆదివారం వేకువ జామున ఉదయం 3.30 గంటలకు ఆలయాన్ని తెరచి 4 గంటల వరకు సుప్రభాతం నిర్వహిస్తామన్నారు. 4 గంటల నుంచి 4.45 గంటల వరకు శ్రీస్వామి వారికి మంగళహారతులు ఇస్తారని, 4.45 గంటల నుంచి 5.45 గంటల వరకు తిరువారాధన, బాల భోగం, ఆరగింపు చేపడతారని వెల్లడించారు.

ఉదయం 5.45 గంటల నుంచి 6.45 గంటల వరకు నిజాభిషేకం జరిపిస్తారన్నారు. 6.45 నుంచి 7.15 గంటల వరకు సహస్రనామార్చన ఉంటుంది. 7.15 గంటల నుంచి భక్తులకు ఉభయ దర్శనాలు, శ్రీసుదర్శన నారసింహ హోమం, నిత్య కల్యాణం, ఆలయ పూజ కార్యక్రమాలు యథావిధిగా జరిపిస్తామని ఈవో వెల్లడించారు. దీపావళి రోజు ఉదయం వేళ ఆలయ నిత్య కైంకర్యాల సమయాల్లో మార్పులు చేయడంతో పాటు భక్తులకు కల్పించే శ్రీస్వామి వారి సుప్రభాత టికెట్లు రద్దు చేశామని తెలిపారు.

హాయిగా నిద్రపోయి రూ.లక్షలు గెలిచి.. వినూత్న పోటీలో యువతికి ప్రైజ్‌మనీ



హాయిగా నిద్రపట్టాలంటే అదృష్టం ఉండాలంటారు కదా! ఆ కునుకే ఓ యువతికి కాసుల వర్షం కురిపించింది. నిద్రను ఓ క్రమశిక్షణతో కూడిన అలవాటుగా మార్చుకుంటే ప్రైజ్‌మనీతో పాటు లగ్జరీ ట్రిప్ కూడా సాధించొచ్చని నిరూపించింది ముంబయికి చెందిన యువతి జినియా ఛటర్జీ. ప్రముఖ పరుపుల తయారీ సంస్థ 'వేక్‌ఫిట్' వినూత్నంగా నిర్వహించిన ఐదో సీజన్ 'స్లీప్ ఇంటర్న్‌షిప్' పోటీల్లో ఆమె విజేతగా నిలిచి రూ.9.6లక్షల ప్రైజ్‌మనీ సొంతం చేసుకోవడం విశేషం. వినూత్న ఛాలెంజ్‌లతో కూడిన ఈ పోటీకి దేశ వ్యాప్తంగా దాదాపు రెండు లక్షలకు పైగా దరఖాస్తులు రాగా.. తుది పోరు కోసం చివరకు పది మందిని ఎంపిక చేశారు. ఈ క్రమంలో 60 రోజుల పాటు ఈ పోటీలో పాల్గొనేవారు కేవలం నిద్రపోవడమే కాకుండా.. తమ నిద్ర సరళిని పర్యవేక్షించడం, నిద్రలో నాణ్యతను ట్రాక్ చేయడం, రోజువారీ నిద్ర సమయాలను క్రమం తప్పకుండా పాటించడం, లీడర్ బోర్డులో ముందువరుసలో ఉండేందుకు ఇచ్చిన టాస్క్‌లను పూర్తి చేయడం వంటి కఠిన నిబంధనలను పాటించారు. వీటిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన జినియా విజేతగా నిలిచి ప్రైజ్‌మనీ అందుకున్నారు.

ధాన్యం నిల్వకు ఆధునిక సైలోలు!

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సంబంధిత ఏజెన్సీల ప్రతినిధుల నుంచి సైలోల నిర్మాణం, నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సాధారణ గిడ్డంగులకు భిన్నంగా భారీ మొత్తంలో ధాన్యాన్ని నేరుగా నిల్వ చేసుకునే ఆధునిక ఉక్కు నిర్మాణాలే సైలోలు. ధాన్యం నిల్వకు ముందే శుభ్రపరిచే, ఆరబెట్టే సదుపాయాలను కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నారు. దీనివల్ల ధాన్యం నాణ్యతను ఎక్కువ కాలం కాపాడటంతో పాటు నిల్వ సమయంలో నష్టాలను తగ్గించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

సైలోల వినియోగం ద్వారా గోనె సంచుల అవసరాన్ని తగ్గించడంతో పాటు ధాన్యం నిల్వకు అయ్యే ఖర్చులను కూడా గణనీయంగా తగ్గించవచ్చనే అంశాన్ని సమావేశంలో పరిశీలించారు. ఒక్కో సైలో కేంద్రంలో లక్ష టన్నుల (10 లక్షల క్వింటాళ్లు) ధాన్యాన్ని నిల్వ చేసే సామర్థ్యం కల్పించాలని ప్రతిపాదించారు. ఈ విధంగా రాష్ట్రంలో పది సైలో కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా మొత్తం 10 లక్షల టన్నుల ధాన్యం నిల్వ సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే రాష్ట్రంలో ధాన్యం నిల్వ వ్యవస్థ మరింత ఆధునికీకరణ చెందడంతో పాటు నిల్వ సామర్థ్యం పెరగనుంది. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సురక్షితంగా భద్రపరిచేందుకు, నిల్వ నిర్వహణలో సామర్థ్యాన్ని పెంచేందుకు సైలోల ఏర్పాటు దోహదపడనుంది. ఈ సమీక్ష సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, అదనపు డైరెక్టర్ రోహిత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పోస్టుల భర్తీకి కసరత్తు!

మొదటిపేజీ తరువాయి

పార్టీలో జరుగుతున్న పరిణామాలు, నాయకుల పనితీరు, పార్టీ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన పూర్తి నివేదికను అధిష్టానానికి అందించినట్లు మహేష్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానం గతంలో మాదిరిగా కాకుండా పార్టీ వ్యవహారాలపై మరింత నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తోందని చెప్పారు. నాయకుల పనితీరును అంచనా వేయడానికి ఏఐసీసీలో ప్రత్యేక వ్యవస్థ పనిచేస్తోందని వెల్లడించారు.

పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన నివేదికలు మూడు రోజుల పాటు ఢిల్లీకి వెళ్లకపోయినా వెంటనే సందేశాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దీన్ని బట్టి పార్టీ కార్యక్రమాలు, నాయకుల పనితీరుపై అధిష్టానం ఎంతటి నిశిత పర్యవేక్షణ చేస్తోందో అర్థమవుతోందన్నారు.

ఇక గవర్నర్ కోటాలో భర్తీ చేయాల్సిన ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై ఇప్పటివరకు ఎలాంటి చర్చ జరగలేదని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీ స్థానాల గెలుపు కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా అందరూ కలిసి కార్యాచరణ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, పార్టీ వ్యవహారాలపై అధిష్టానం పర్యవేక్షణ వంటి అంశాలపై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

గంజాయి లేడీ డాన్ నీతూ భాయి అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

కొన్నేళ్లుగా తప్పించుకుని తిరుగుతున్న గంజాయి లేడీ డాన్ కలపాటి నీతూ భాయిని పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని ఆసిఫ్‌నగర్‌లో ఆమెను తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ అండ్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్(ఈగల్) టీమ్ అరెస్టు చేసింది. గత 9 ఏళ్లుగా నీతూ భాయి గంజాయి దందా కొనసాగిస్తుంది.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే టార్గెట్‌గా ఆమె గంజాయి వ్యాపారం చేస్తుంది. ఈ క్రమంలోనే ఆమెపై పలు కేసులు నమోదు కాగా, గత రెండేళ్లుగా పోలీసుల కళ్లు గప్పి తిరుగుతుంది. అయితే నీతా భాయిపై తీవ్రంగా దృష్టి పెట్టిన ఈగల్ టీమ్.. ఆమెను ఎట్టకేలకు అదుపులోకి తీసుకుంది. నీతూ భాయిపై సుమారు 30కి పైగా కేసులు ఉన్నాయి.

ఆమెను అరెస్టు చేసే క్రమంలో ఎలాంటి మత్తు పదార్థాలు లభించనప్పటికీ రూ. లక్ష వరకూ నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల నీతూ భాయి అక్రమ సంపాదన, మనీ లాండరింగ్‌పై ఈడీ హైదరాబాద్‌లో సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే.

సింగరేణి ప్రాంతంలో డేటా సెంటర్స్

మొదటిపేజీ తరువాయి

మూతపడిన ఓపెన్ కాస్ట్ గనులను సద్వినియోగం చేసేందుకు సింగరేణి పలు ప్రాంతాల్లో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని సంస్థ అధికారులు వెల్లడించారు. డేటా సెంటర్లకు పీక్ అవర్స్‌లో నిరంతరాయ విద్యుత్ అందించటం కోసం ఈ ప్లాంట్లు ఉపయోగపడతాయన్నారు. మైనింగ్ రంగంలో అపార అనుభవం గల సింగరేణి కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించిందని, ఇప్పటికే పలు దేశాలతో ఉమ్మడి భాగస్వామ్యం, సాంకేతిక సహకారంపై చర్చిస్తోందని సంస్థ చైర్మన్ వెల్లడించారు.

దీనిపై అమెరికన్ బృందం స్పందిస్తూ తమ దేశంలో కీలక ఖనిజ రంగంలో ఉన్న పలు సంస్థలతో కలిసి పని చేయడానికి అవకాశాలున్నాయని తెలిపారు. సింగరేణి ఇటీవల కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన జియో సైన్స్ లేబొరేటరీలో ఉన్న సౌకర్యాలు, ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్‌లో దాగి ఉన్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ వంటి అంశాలపై కూడా అమెరికన్ బృందం ఆసక్తి చూపించింది. ఏప్రిల్‌లో అమెరికాలో జరిగే కీలక ఖనిజ సదస్సులో పాల్గొనాల్సిందిగా సింగరేణిని ఆహ్వానించారు. సమావేశంలో అమెరికన్ కాన్సులేట్ బృందానికి చెందిన పొలిటికల్, ఎకనమిక్ స్పెషలిస్ట్‌లు శ్రీమలి కరి, శిబా త్రిపాఠి, కమర్షియల్ స్పెషలిస్ట్ సునేల్ కుమ్మర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడే ఐవీఎఫ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ రద్దు: మంత్రి రాజనర్సింహ

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'అండాల అక్రమ సేకరణ ముఠాతో సంబంధాలున్న అన్ని ప్రైవేట్ ఐవీఎఫ్ కేంద్రాలను శాశ్వతంగా సీజ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలి. అక్రమాలకు పాల్పడిన వైద్యులపై చర్యల విషయంలో రాష్ట్ర వైద్య మండలి, నేషనల్ మెడికల్ కౌన్సిల్ అధికారులతో సంప్రదింపులు జరిపి, వారి రిజిస్ట్రేషన్ల రద్దుకు సిఫారసు చేయాలి. సరోగసి, అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) చట్టాల అమలును మరింత పటిష్ఠం చేయడంపై దృష్టి సారించాలి' అని మంత్రి అధికారులకు సూచించారు. గతంలో సృష్టి ఫర్టిలిటీ సెంటర్‌లో జరిగిన అక్రమాలను ప్రభుత్వం అరికట్టిన విషయాన్ని మంత్రి ఈ

ఎఫ్ఎంజీ ఇంటర్న్స్ నిరసనకు ఆమ్ ఆద్మీ పార్టీ మద్దతు

యువ వైద్యుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి: బుర్ర రాము గౌడ్

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,

నవంబర్ 7: విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసి స్వదేశంలో వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్న ఎఫ్ఎంజీ (ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్) ఇంటర్న్స్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర రాము గౌడ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఎఫ్ఎంజీ ఇంటర్న్స్ తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. నిరసన కార్యక్రమానికి హాజరైన బుర్ర రాము గౌడ్ మాట్లాడుతూ.. విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసి దేశానికి తిరిగి వచ్చిన యువ వైద్యుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఇంటర్న్స్‌తో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. నిరసనకారులను అణచివేయడం కాకుండా వారి వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకోవాలని



సూచించారు. ఎఫ్ఎంజీ ఇంటర్న్స్‌కు మద్దతుగా ఐఎంజీ ఇంటర్న్స్ కూడా ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎఫ్ఎంజీ , ఐఎంజీ ఇంటర్న్స్ మధ్య ఐక్యత మరింత బలపడాలని, తెలంగాణలో జరుగుతున్న ఈ పోరాటానికి దేశంలోని ఇతర రాష్ట్రాల వైద్య ఇంటర్న్స్ కూడా సంఘీభావం ప్రకటించాలని పిలుపునిచ్చారు.

తెలంగాణలోనూ ఆప్ విధానాలు అమలు చేయాలి

ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాలు విద్య, వైద్యం, యువత సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నాయని బుర్ర రాము గౌడ్ తెలిపారు. అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో ఢిల్లీలో, భగవంత్ మాన్ నాయకత్వంలో పంజాబ్‌లో అమలవుతున్న విధానాలను ప్రస్తావిస్తూ.. పంజాబ్‌లో వైద్య ఇంటర్న్స్‌కు సుమారు రూ.22 వేల స్టైపెండ్ అందిస్తున్నారని పేర్కొన్నారు. యువ వైద్యుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. యువ వైద్యులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్లపైకి వచ్చే పరిస్థితి ఏర్పడటం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. ఇంటర్న్స్ ప్రతినిధులతో చర్చించి వారి సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఎంజీ ఇంటర్న్స్ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, శాంతియుత నిరసన చేస్తున్న వారిపై ఎలాంటి వేధింపులకు పాల్పడకూడదని, ఎఫ్ఎంజీ , ఐఎంజీ ప్రతినిధులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా ఎఫ్ఎంజీ ఇంటర్న్స్ ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరింది. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకులు ఎం. శివాజీ, కొడంగల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొని నిరసన చేస్తున్న వైద్య ఇంటర్న్స్‌కు సంఘీభావం తెలిపారు. ఎఫ్ఎంజీ , ఐఎంజీ ఇంటర్న్స్ ఐక్యతే వారి బలమని, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఆమ్ ఆద్మీ పార్టీ వారికి అండగా నిలుస్తుందని బుర్ర రాము గౌడ్ స్పష్టం చేశారు.

సింగరేణి ప్రైవేటీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వ కుట్ర: మాదాసి రామమూర్తి

ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సహకరిస్తున్నాయని ఆరోపణ



గోదావరిఖని, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

సింగరేణి సంస్థను ప్రైవేటీకరించేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి ఆరోపించారు. శనివారం ఎయిటింక్లయిన్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రామగుండం ఓసీపీ--3లో అద్దె ప్రాతిపదికన ప్రైవేటు డ్రిల్లింగ్ యంత్రాన్ని తీసుకొచ్చి, నిర్వహణతోపాటు మరమ్మతులనూ ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారని పేర్కొన్నారు. రెండు డ్రిల్లింగ్ యంత్రాలను కాంట్రాక్టు పద్ధతిలో వినియోగించేందుకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, మరో నాలుగు యంత్రాల కోసం ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ప్రభుత్వం, యాజమాన్యం చేపడుతున్న కాంట్రాక్టీకరణకు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ సహకరిస్తున్నాయని విమర్శించారు.రామగుండం ఓసీపీ--1లో బండ, మట్టి తొలగింపు పనులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారని అన్నారు. గతంలో 1,700 మంది కార్మికులు పనిచేసిన ఈ గనిలో ప్రస్తుతం వారి సంఖ్య 800కు తగ్గిందని పేర్కొన్నారు. ప్రైవేటీకరణతో కార్మికుల ఉపాధికి ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రణాళిక లోపం, విడిభాగాల కొరతతో పందల కోట్ల రూపాయల విలువైన భారీ యంత్రాలు నిరుపయోగంగా మారుతున్నాయని రామమూర్తి ఆరోపించారు. కూలెంట్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్, హైడ్రాలిక్ ఆయిల్, టైర్ల కొరతతో యంత్రాలు నిలిచిపోతున్నాయని తెలిపారు. కార్మికులు పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ వారి సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంలో యాజమాన్యం విఫలమైందని విమర్శించారు.సమావేశంలో కార్మిక నాయకులు భేతి చంద్రయ్య, మామిడి తిరుపతి, దాసరి శ్రీనివాస్, శశాంక్, బి.శ్రీనివాస్, నరేందర్, మహేందర్, పి.శ్రీనివాస్, దినేష్, దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ సంకల్పం

పేదల ఇళ్లలో దీపావళి వెలుగులు నింపేందుకు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి'
లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొననున్న మంత్రి పొంగులేటి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

రాష్ట్రంలో ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే గొప్ప సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఇల్లు అనేది కేవలం నాలుగు గోడల నిర్మాణం మాత్రమే కాదని.. ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవం, భద్రత, భరోసా కల్పించే చిరునామా అని మంత్రి పేర్కొన్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకుని, వారి సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రూపొందించిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే కార్యాచరణలో పెట్టి, అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి



కార్యక్రమంపై శనివారం నాడు సచివాలయంలో హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ

మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసిందని వివరించారు. విడతలవారీగా ఆర్థిక సహాయం అందిస్తూ పేద కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ లక్షలాది కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురింపజేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు కేవలం నివాసాన్ని కల్పించడమే కాకుండా వారి కుటుంబాల్లో ఆనందం, ఆత్మవిశ్వాసం, భవిష్యత్తుపై భరోసా నింపడమే ప్రభుత్వ అసలైన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అందులో భాగంగానే 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమానికి రూపకల్పన చేశామని తెలిపారు. పేదల ఇళ్లలో వెలుగులు నింపుతూ, వారి కుటుంబాలతో కలిసి పండుగ సంతోషాలను పంచుకోవాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం కామంచికల్, నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం, కూసుమంచి మండలం పాలేరులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దీపావళి వేడుకల్లో పాల్గొననున్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో మమేకమై పండుగ సంబరాలను పంచుకోనున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన సింగిల్ విండో డైరెక్టర్ పవన్ నాయక్...



కల్వకుర్తి, ట్రైనెట్ న్యూస్ నవంబర్ 07 :

నాగర్ కర్నూల్ జిల్లా, ఉమ్మడి వెల్దండ మండల సింగిల్ విండో డైరెక్టర్ గా ఎంపికైన జేపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కో ఆపరేటివ్ పవన్ నాయక్ హైదరా బాద్ లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నా రాయణరెడ్డి నివాసంలో ఆయన ను మర్యాద పూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువాలతో ఘనంగా సన్మానిం చి, పూల మొక్క అందజేసి దీపా వళి పండుగ శు భాకాంక్షలు తెలి పారు. తనను డైరెక్టర్ గా నియ మించినందుకు పవన్ నాయక్ ఎమ్మెల్యేకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధ తతో నిర్వర్తిస్తూ, రైతుల సంక్షే మానికి, సింగిల్ విండో అభివృ ద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశా రు. నూతనంగా ఎంపికైన డైరె క్టర్లు మండల రైతాంగానికి మె రుగైన సేవలు అందించాలని, సహకార రంగాన్ని బలోపేతం చేయాలని ఎమ్మెల్యే ఈ సంద ర్భంగా సూచించారు. అదేవి ధంగా నూతనంగా ఎన్నికైన సింగల్ విండో డైరెక్టర్లు కె.పుల్లయ్య, రామకృష్ణ, మల్లేష్ లు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మా నించి, అభినందనలు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో గ్రామస్థులు సైదులు, వెల్జాల వెంకటేష్, భాస్కర్ రెడ్డి, శేఖర్, పరుశు రాం, శ్రీను, కిషన్ తదితరులు ఉన్నారు.

వరి ధాన్యం నిల్వకు రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక సైలోలు

తేమ పరీక్ష, శుభ్రపరచడం, ఆరబెట్టడం, నిల్వకు ఒకే ప్రాంగణంలో సదుపాయాలు
పౌర సరఫరాల సంస్థ ద్వారా నేరుగా, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటుకు రెండు నమూనాలు
సచివాలయంలో ప్రతిపాదనలను సమీక్షించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,

నవంబర్ 7 : వరి ధాన్యాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో ఆరబెట్టి, నాణ్యతను కాపాడుతూ ఎక్కువ కాలం భద్రపరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక సైలోల వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందిస్తోంది. శనివారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సైలోల నిర్మాణం, నిర్వహణ, నిధుల సమీకరణపై సమీక్షించారు. పంట కోత తర్వాత నిల్వ నష్టాలను తగ్గించడం, మార్కెట్‌లో ధర అనుకూలించే వరకు రైతులు ధాన్యాన్ని భద్రపరచుకునే వీలు కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.

ధాన్యం సైలోలోకి ఎలా చేరుతుంది?

ధాన్యాన్ని పెద్ద మొత్తంలో నేరుగా నిల్వ చేయగల భారీ ఉక్కు గిడ్డంగులే సైలోలు. ప్రతిపాదిత సైలో కేంద్రాల్లో ధాన్యాన్ని తూకం వేసేందుకు తూకం వంతెనలు, తేమ, నాణ్యతను పరీక్షించేందుకు ప్రయోగశాల ఏర్పాటు చేయనున్నారు. కేంద్రానికి వచ్చిన ధాన్యంలో మట్టి, చెత్త వంటి మలినాలను శుభ్రపరిచే యంత్రాలతో తొలగిస్తారు. తేమ ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని డ్రయర్లతో ఆరబెట్టి, సురక్షిత నిల్వకు అనువైన స్థాయికి తేమను తగ్గిస్తారు.

ఆరబెట్టిన ధాన్యాన్ని యాంత్రిక పరికరాల సాయంతో నేరుగా



ఉక్కు సైలోల్లోకి తరలించి నిల్వ చేస్తారు. ఈ పద్ధతిలో గోనె సంచుల వినియోగం తగ్గుతుంది. నిల్వ సమయంలో ధాన్యం నాణ్యతను పరీక్షించేందుకు, పురుగుల బెడదను నియంత్రించేందుకు అవసరమైన ఏర్పాట్లనూ ప్రతిపాదించారు.

సైలోల ఏర్పాటుకు రెండు నమూనాలు

మొదటి నమూనాలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ గుర్తింపు పొందిన ఆర్థిక సంస్థల నుంచి రుణాలు సమీకరించి నేరుగా సైలోలను ఏర్పాటు చేయనుంది. రెండో నమూనాలో తొలిదశలో రాష్ట్రవ్యాప్తంగా గుర్తించనున్న సుమారు 20 ప్రదేశాల్లో ప్రైవేటు పారిశ్రామికవేత్తలు సైలోలను ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తారు. పెట్టుబడులు ఆర్థికంగా ఆచరణీయమయ్యేందుకు పౌర సరఫరాల సంస్థ నిర్దిష్ట కాలానికి అద్దె చెల్లింపుల హామీ ఇచ్చే ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు. సైలోల నిర్మాణ, నిర్వహణ వ్యయాలు, నిధుల సమీకరణ, అద్దె చెల్లింపు బాధ్యతలను అంచనా వేయాలని మంత్రి అధికారులను కోరారు.

తక్కువ వడ్డీకి ఆర్థిక సంస్థల నుంచి రుణాలు పొందే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. అనువైన ప్రదేశాలను గుర్తించి, ఆర్థిక, సాంకేతిక నిపుణులతో సంప్రదించి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేయాలన్నారు.

మార్కెట్ ధర అనుకూలించినప్పుడు అమ్ముకునే వీలు

తాజాగా కోసిన వరి ధాన్యంలో సాధారణంగా సుమారు 25 శాతం తేమ ఉంటుందని మంత్రి వివరించారు. ఆరబెట్టే, భద్రంగా నిల్వ చేసే సదుపాయాలు లేక చాలామంది రైతులు అప్పటి మార్కెట్ ధరకే, కొన్నిసార్లు కోత ముగిసిన 24 గంటల్లోనే, ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తోందన్నారు. సైలో కేంద్రాల్లో శాస్త్రీయంగా ఆరబెట్టి నిల్వ చేసే వీలు కలిగితే రైతులు ధర అనుకూలించినప్పుడు ధాన్యాన్ని అమ్ముకోగలుగుతారని చెప్పారు.

ప్రీమియం వరి రకాల ధాన్యంలో తేమ సుమారు 25 శాతం ఉన్నప్పుడు క్వింటాలుకు రూ.3,500 నుంచి రూ.4,500 వరకు ధర పలుకుతోందని మంత్రి పేర్కొన్నారు. అదే ధాన్యాన్ని శాస్త్రీయంగా ఆరబెట్టి తేమను సుమారు 12 శాతానికి తగ్గిస్తే క్వింటాలుకు రూ.5,000 నుంచి రూ.5,500 వరకు ధర పలికే అవకాశం ఉందని వివరించారు. జేఎస్ఆర్, ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ వంటి తెలంగాణ వరి రకాలకు దేశీయ, విదేశీ మార్కెట్లలో ఆదరణ పెరుగుతోందని, కొన్ని మార్కెట్లలో జేఎస్ఆర్ బియ్యం బాస్మతి కంటే అధిక ధర పలుకుతోందని మంత్రి పేర్కొన్నారు. ఖరీఫ్, రబీ రెండు సీజన్లలోనూ రాష్ట్రంలో ప్రధాన పంట అయిన వరికి మెరుగైన నిల్వ సదుపాయాలు కల్పించడం వ్యవసాయ రంగ వృద్ధికి, రాష్ట్ర జీడీపీ పెరుగుదలకు దోహదపడుతుందని చెప్పారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న తెలంగాణ లక్ష్యానికి ఇది తోడ్పడుతుందన్నారు. సమీక్షలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర, అదనపు డైరెక్టర్ రోహిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం నిల్వకు ఆధునిక సైలోల ఏర్పాటు.. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 07:

రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని భద్రంగా, నాణ్యత తగ్గకుండా నిల్వ చేసేందుకు ఆధునిక సైలోల ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఇందులో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

రాష్ట్రవ్యాప్తంగా సైలోల ఏర్పాటు సాధ్యాసాధ్యాలు, వాటి నిర్మాణానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణ విధానాలు, నిర్మాణ వ్యయం తదితర అంశాలపై మంత్రి నిపుణులు, పౌర సరఫరాల శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సంబంధిత ఏజెన్సీల ప్రతినిధుల నుంచి సైలోల నిర్మాణం, నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సాధారణ గిడ్డంగులకు భిన్నంగా భారీ మొత్తంలో ధాన్యాన్ని నేరుగా నిల్వ చేసుకునే ఆధునిక ఉక్కు నిర్మాణాలే సైలోలు. ధాన్యం నిల్వకు ముందే శుభ్రపరిచే, ఆరబెట్టే సదుపాయాలను కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నారు. దీనివల్ల ధాన్యం నాణ్యతను ఎక్కువ కాలం కాపాడటంతో పాటు నిల్వ సమయంలో నష్టాలను తగ్గించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

సైలోల వినియోగం ద్వారా గోనె సంచుల అవసరాన్ని



తగ్గించడంతో పాటు ధాన్యం నిల్వకు అయ్యే ఖర్చులను కూడా గణనీయంగా తగ్గించవచ్చనే అంశాన్ని సమావేశంలో పరిశీలించారు. ఒక్కో సైలో కేంద్రంలో లక్ష టన్నుల (10 లక్షల క్వింటాళ్లు) ధాన్యాన్ని నిల్వ చేసే సామర్థ్యం కల్పించాలని ప్రతిపాదించారు. ఈ విధంగా రాష్ట్రంలో పది సైలో కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా మొత్తం 10 లక్షల టన్నుల ధాన్యం నిల్వ సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే రాష్ట్రంలో ధాన్యం నిల్వ వ్యవస్థ మరింత ఆధునికీకరణ చెందడంతో పాటు నిల్వ సామర్థ్యం పెరగనుంది. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సురక్షితంగా భద్రపరిచేందుకు, నిల్వ నిర్వహణలో సామర్థ్యాన్ని పెంచేందుకు సైలోల ఏర్పాటు దోహదపడనుంది. ఈ సమీక్ష సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, అదనపు డైరెక్టర్ రోహిత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

దీపావళి వెలుగులు ప్రతి ఇంటా సుఖసంతోషాలు నింపాలి: ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 07:



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ప్రజల జీవితాల్లోని చీకట్లను తొలగించి, వారి బతుకుల్లో కొత్త వెలుగులు నింపే లక్ష్యంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగకు విశిష్టమైన ప్రాధాన్యత ఉందన్నారు.

దీపాల వెలుగులతో ఇళ్లను, పరిసరాలను అలంకరించుకుని రాష్ట్ర ప్రజలంతా ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దీపావళి కాంతులు ప్రతి ఇంటా సుఖసంతోషాలను నింపాలని, ప్రజల జీవితాలు ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, శాంతిసౌభాగ్యాలతో వెల్లివిరియాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

పండుగ సంబరాల వేళ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, కాలుష్యానికి తావులేకుండా, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చిన్నారులు, పెద్దలు అందరూ సురక్షిత వాతావరణంలో దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

బొగ్గు రంగంలో సీఎస్ఆర్ కార్యక్రమాల సమర్థ అమలుపై కోల్‌కతాలో జాతీయ స్థాయి శిక్షణ

రెండు రోజుల సామర్థ్యాభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి అధికారులు
సింగరేణి అమలు చేస్తున్న వినూత్న సీఎస్ఆర్ కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో ప్రశంసలు
జూ=లో ఉన్నత విద్యార్హత సాధించిన డీజీఎం నిమ్మ భాస్కర్‌ను అభినందించి
సన్మానించిన సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాశ్ జ్యోతి



సింగరేణి భవన్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 07:

బొగ్గు రంగానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థల్లో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాల అమలులో మరింత సమర్థతను పెంపొందించడం, ప్రాజెక్టుల రూపకల్పన, నిధుల సద్వినియోగం, పర్యవేక్షణ, మూల్యాంకనం, సామాజిక ప్రభావ అంచనా తదితర అంశాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో కోల్‌కతాలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ స్థాయి సామర్థ్యాభివృద్ధి కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్) అధికారులు పాల్గొన్నారు. కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసీఏ), కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 4, 5 తేదీలలో “బొగ్గు రంగ సంస్థల కోసం ప్రత్యేక కార్పొరేట్ సామాజిక బాధ్యత విధానంపై రెండు రోజుల సామర్థ్యాభివృద్ధి శిక్షణ” పేరిట ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఐసీఏ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ గరిమా దధీచ్ బొగ్గు రంగ సంస్థలకు అనువైన ప్రత్యేక సీఎస్ఆర్ విధానాలు, సామాజిక అవసరాల ఆధారంగా ప్రాజెక్టుల ఎంపిక, ప్రణాళికాబద్ధమైన అమలు, నిధుల సమర్థ వినియోగం, పర్యవేక్షణ, ఫలితాల మూల్యాంకనం, దీర్ఘకాలిక సామాజిక ప్రభావం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సింగరేణి సంస్థ తరపున హైదరాబాద్ కార్యాలయ డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఐఈ), పరిపాలనాధికారి శ్రీ నిమ్మ భాస్కర్, సీఎస్ఆర్ విభాగం సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్.ఎం.డి. గౌస్ పాషా ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి ప్రతినిధిగా నిమ్మ భాస్కర్ సంస్థ అమలు చేస్తున్న వివిధ ప్రతిష్ఠాత్మక సామాజిక బాధ్యత కార్యక్రమాలు, వాటి లక్ష్యాలు, అమలు విధానాలు, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలు, సామాజిక అభివృద్ధికి అందిస్తున్న సహకారాన్ని సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం, జస్టిస్ ఆన్ వీల్స్, హరే కృష్ణ ఫౌండేషన్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహార పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, జలవనరుల పునరుద్ధరణ, గ్రామీణ ప్రాంతాల్లో సురక్షిత తాగునీటి సదుపాయాల ఏర్పాటు, నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళాల నిర్వహణ, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు, స్వయం ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా తేనెటీగల పెంపకం ప్రోత్సాహం తదితర కార్యక్రమాలను వివరించారు.

స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో సింగరేణి అమలు చేస్తున్న ఈ వినూత్న, ప్రజోపయోగ కార్యక్రమాల పట్ల కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థల ప్రతినిధులు ప్రశంసలు వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్య, ఉపాధి, గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సామాజిక సంక్షేమం వంటి రంగాల్లో సింగరేణి చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు.

సీఎస్ఆర్ లో ఉన్నత విద్యార్హత సాధించిన నిమ్మ భాస్కర్‌కు సీఎండీ అభినందనలు

సింగరేణి డిప్యూటీ జనరల్ మేనేజర్ నిమ్మ భాస్కర్ ఇటీవల ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు. సీఎస్ఆర్ రంగంలో ప్రత్యేక విద్యార్హత సాధించడంతో పాటు కోల్‌కతాలో జరిగిన జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమంలో సింగరేణి సామాజిక బాధ్యత కార్యక్రమాలను సమర్థవంతంగా వివరించి, సంస్థకు ప్రశంసలు లభించేలా కృషి చేసిన నిమ్మ భాస్కర్‌ను సింగరేణి సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాశ్ జ్యోతి, ఐఏఎస్ అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్) టి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

దీర్ఘకాలిక సామాజిక ప్రయోజనాలే సీఎస్ఆర్ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం

సీఎస్ఆర్ కార్యక్రమాలు కేవలం నిధుల కేటాయింపు, వ్యయానికే పరిమితం కాకుండా, స్థానిక సమాజాల వాస్తవ అవసరాలను తీర్చడంతో పాటు దీర్ఘకాలిక సామాజిక, ఆర్థిక ప్రయోజనాలను అందించేలా రూపొందించి అమలు చేయాల్సిన ఆవశ్యకతను ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రధానంగా వివరించారు.

సింగరేణి సంస్థ బొగ్గు గనుల పరిసర ప్రాంతాల ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ విద్య, వైద్యం, తాగునీరు, పర్యావరణ పరిరక్షణ, యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన వంటి రంగాల్లో అనేక జూ= కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఇటువంటి జాతీయ స్థాయి సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాల్లో అధికారుల భాగస్వామ్యం ద్వారా ఆధునిక సీఎస్ఆర్ విధానాలు, ఉత్తమ ఆచరణలు, సామాజిక ప్రభావ మూల్యాంకన పద్ధతులపై అవగాహన మరింత పెరుగుతుందని, తద్వారా సింగరేణి సంస్థ చేపట్టే సామాజిక బాధ్యత కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా, ఫలితాల ఆధారితంగా అమలు చేసేందుకు దోహదపడుతుందని సంస్థ పేర్కొంది.

కొడంగల్ రూపురేఖలు మార్చనున్న ‘రేర్’ ఇండస్ట్రియల్ హబ్.. పెట్టుబడులకు కొత్త చిరునామాగా గ్రామీణ తెలంగాణ!





కొడంగల్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

ఒకప్పుడు వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న కొడంగల్ ప్రాంతం.. ఇక పారిశ్రామిక ప్రగతికి కొత్త వేదికగా మారబోతోంది. పరిశ్రమలు నగరాలకే పరిమితం కాకుండా పల్లెలకు విస్తరించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రేర్ (రేర్-- రూరల్ అగ్రికల్చర్ రీజినల్ ఎకానమీ) ఇండస్ట్రియల్ హబ్ ఈ ప్రాంత అభివృద్ధిలో కీలక మలుపుగా నిలవనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

943 ఎకరాల్లో పారిశ్రామిక ప్రస్థానం

కొడంగల్‌లో 943.34 ఎకరాల విస్తీర్ణంలో ఈ పారిశ్రామిక హబ్‌ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నారు. వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలను ఆకర్షించేలా రోడ్లు, నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. భూసేకరణ కోసం ఇప్పటికే రూ.220 కోట్లు ఖర్చు చేయగా, మౌలిక వసతుల అభివృద్ధికి రూ.441.91 కోట్ల వ్యయ ప్రణాళిక రూపొందించారు. రేడియల్ రోడ్డు వెంబడి ఈ హబ్ ఉండటం పరిశ్రమలకు రవాణాపరంగా అదనపు ప్రయోజనం కానుంది.

రూ.252.86 కోట్ల పెట్టుబడులు.. 535 మందికి ఉపాధి

ఈ పారిశ్రామిక హబ్‌లోకి ఇప్పటికే రెండు సంస్థలు అడుగుపెట్టాయి. బిర్లా నూ లిమిటెడ్ ఫైబర్ సిమెంట్ బోర్డుల తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుండగా, ఎకోపామ్ ఆయిల్ అండ్ ఫ్యాట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెజిటబుల్ ఆయిల్స్ తయారీతో పాటు వ్యవసాయ పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టనుంది. ఈ రెండు సంస్థలకు కలిపి 96 ఎకరాల భూమిని కేటాయించారు. ప్రతిపాదిత పెట్టుబడులు రూ.252.86 కోట్లు కాగా, దాదాపు 535 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

పల్లెల్లోనే ఉపాధి.. ప్రాంతీయ అభివృద్ధికి బాటలు

హైదరాబాద్ వంటి మహానగరాలకే పారిశ్రామిక అభివృద్ధిని పరిమితం చేయకుండా రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకూ పెట్టుబడులను తీసుకెళ్లడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. స్థానిక యువత ఉద్యోగాల కోసం దూర ప్రాంతాలకు వలస వెళ్లకుండా సొంత ప్రాంతంలోనే ఉపాధి పొందే అవకాశం కల్పించడం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రోత్సాహం అందించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. మొత్తంగా, రేర్ ఇండస్ట్రియల్ హబ్ కొడంగల్‌కు కేవలం పరిశ్రమలను తీసుకురావడమే కాకుండా ఉపాధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి కొత్త దిశ చూపించే ప్రాజెక్టుగా నిలవనుంది. పారిశ్రామిక ప్రగతి పల్లెబాట పట్టిస్తే గ్రామీణ తెలంగాణ ముఖచిత్రమే మారుతుందనే ఆశలకు ఈ హబ్ నాంది పలుకుతోంది.

పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి..

కొడంగల్‌లో పెట్టుబడులకు ఆహ్వానం

తెలంగాణలో పారిశ్రామిక అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్‌లో పారిశ్రామికవేత్తలతో ప్రత్యేక ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దాదాపు 100 మంది పారిశ్రామికవేత్తలు, వివిధ పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

కొడంగల్ పరిసర ప్రాంతాలతో పాటు హైదరాబాద్ విమానాశ్రయ ప్రాంతం, ఇతర పారిశ్రామిక క్లస్టర్లకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగం, గ్రీన్ టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధనం, ఉక్కు, రాగి, టెక్స్‌టైల్స్, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు చెందిన ప్రతినిధులతో ముఖ్యమంత్రి చర్చించారు. కొడంగల్ ప్రాంతంలో పారిశ్రామిక పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలు, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలకు కూడా పరిశ్రమలను విస్తరించి సమతుల్య అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఈ సమావేశం సాగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పారిశ్రామికవేత్తల భాగస్వామ్యంతో కొడంగల్‌ను పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఈ ముఖాముఖి సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.

బి. ఎస్సీ(హాన్)అగ్రికల్చర్ కోర్స్ లో 60 స్పాన్సర్డ్ సీట్లలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలి

- ఈనెల 8వతేదీ నుంచి ఆన్ లైన్ లో అప్లై చేయాలి
- ఆఖరు తేదీ ఈనెల 13వ తేదీ
- ఈఏపీసెట్--2026 పరీక్షలో అర్హత సాధించిన వారికే
- విద్యార్థులు తెలంగాణ బీసీ అయి బీసీ గురుకుల లేదా హాస్టల్స్ లో చదివి ఉండాలి
- ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి
- మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ గురుకుల విద్యాసంస్థల సొసైటీ ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల్లో బీ. ఎస్సీ(హాన్) అగ్రికల్చర్ కోర్సు లో 60స్పాన్సర్డ్ సీట్లలో ప్రవేశం కోసం ఈనెల8వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవాలని మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్పాన్సర్డ్ సీట్లు లో ప్రవేశం కోసం https://ug.mjptbcwreis.net ద్వారా దరఖాస్తు చేసుకోవాలని శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 13వ తేదీ ఆఖరు తేదీ అని సూచించారు. ఇంటర్‌మీడియట్ (బైపీసీ గ్రూప్) లేదా దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణతతో పాటు తెలంగాణ స్టేట్ టీజీ ఈఏపీసెట్--2026(పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు

తెలంగాణ వెనుకబడిన తరగతుల (బీసీ) అయి మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ గురుకుల విద్యాసంస్థల సొసైటీ జూనియర్ కళాశాలల్లో అభ్యసించి ఉండాలి లేదా బీసీ సంక్షేమ వసతి గృహాల్లో బోర్డర్లుగా చేరి ఇంటర్ చదివిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆసక్తి గల విద్యార్థులు ప్రాస్పెక్టస్, ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్ కోసం https://ug.mjptbcwreis.net ýñ<‘ https://mjptbcwreis.telangana.gov.in వెబ్‌సైట్ ను సందర్శించాలన్నారు.

ఈ కోర్సు కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు గ్రామీణ ప్రాంతానికి చెందినవారు అయితే వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 1,50,000 రూపాయలు, పట్టణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 2,00,000 రూపాయలకు మించకూడదని ఆయన తెలిపారు. ఈనెల 13వ తేదీ లోగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు రుసుము రూ.200/- ఆన్‌లైన్ పేమెంట్ గేట్‌వే ద్వారా చెల్లించాలని, అవసరమైన అన్ని ధ్రువపత్రాలను దరఖాస్తుతో పాటు అప్‌లోడ్ చేయాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపిక టీజీ ఎప్సెట్

--2026 ర్యాంకుల ఆధారంగా జరుగుతుందన్నారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు ఆఫీస్ పని దినాల్లో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు 040--23328266 నంబరులో హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలి లేదా ఎయజూఽఎఅంంఅశీఅషవశ్రీశ్రీఏస్థఖిఅశ్రీ.షశీఏ కు మెయిల్ పంపించాలని కార్యదర్శి బడుగు సైదులు సూచించారు.

వినియోగదారుల వివాదాల్లో మధ్యవర్తిత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి


సత్వర, సులభ, తక్కువ ఖర్చుతో న్యాయానికి దోహదం: జస్టిస్ పి. శామ్ కోశి



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

వినియోగదారుల వివాదాలను పరస్పర చర్చలు, అవగాహనతో సామరస్యంగా పరిష్కరించేందుకు మధ్యవర్తిత్వాన్ని వినియోగదారుల న్యాయవ్యవస్థలో అంతర్భాగంగా అభివృద్ధి చేయాలని తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు జస్టిస్ పి. శామ్ కోశి పేర్కొన్నారు. సుదీర్ఘ న్యాయపోరాటాలతో వినియోగదారులు ఇబ్బందులు పడకుండా సత్వర పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, కమిషన్ బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఖైరతాబాద్‌లోని ఏరువాక భవన్‌లో నిర్వహించిన మధ్యవర్తిత్వ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ--కామర్స్, డిజిటల్ వేదికలు, ఆన్‌లైన్ సేవలు విస్తరించడంతో వినియోగదారుల లావాదేవీల స్వరూపంతోపాటు వివాదాల అవకాశాలూ పెరిగాయని జస్టిస్ శామ్ కోశి అన్నారు. తటస్థ మధ్యవర్తి సహాయంతో ఇరుపక్షాలు స్వచ్ఛందంగా అంగీకారయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనడమే మధ్యవర్తిత్వమని వివరించారు. ఈ ప్రక్రియలో నిష్పాక్షికతను పాటిస్తూ బలహీనవర్గాల ప్రయోజనాలను పరిరక్షించాలని సూచించారు. మోసం, ఫోర్జరీ, బలవంతం, తీవ్రమైన వైద్య నిర్లక్ష్యం, నేరపూరిత అంశాలు, విస్తృత ప్రజాప్రయోజనాలతో ముడిపడిన వివాదాలకు న్యాయస్థాన విచారణ అవసరమని పేర్కొన్నారు.మధ్యవర్తులకు నిరంతర శిక్షణ, ప్రత్యేక ప్యానెళ్లు, మౌలిక సదుపాయాలతో కూడిన కేంద్రాలు, సమర్థవంతమైన కేసుల సిఫార్సు విధానం అవసరమన్నారు. ఆన్‌లైన్ మధ్యవర్తిత్వంతో మారుమూల ప్రాంతాలకు న్యాయసేవలను చేరువ చేయవచ్చని, సాంకేతిక సదుపాయాలు లేనివారు ఈ ప్రక్రియకు దూరం కాకుండా చూడాలని సూచించారు. ముందుగా మధ్యవర్తిత్వానికి ప్రయత్నించి, అవసరమైతే న్యాయవిచారణకు వెళ్లే విధానాన్ని న్యాయవాదులు ప్రోత్సహించాలన్నారు.హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసుమి భట్టాచార్య మాట్లాడుతూ ఫిర్యాదు దాఖలు దశలోనే మధ్యవర్తిత్వ అవకాశాన్ని కల్పించాలని సూచించారు. జిల్లా కేంద్రాల్లో వ్యాజ్యానికి ముందు మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించడం, ప్రత్యేక వినియోగదారుల హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేయడం అవసరమన్నారు. వ్యాపార సంస్థలు, ఈ--కామర్స్ వేదికలు ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు.రాష్ట్ర వినియోగదారుల కమిషన్ అధ్యక్షురాలు జస్టిస్ జి. రాధారాణి మాట్లాడుతూ మధ్యవర్తిత్వాన్ని కమిషన్ల రోజువారీ పనితీరులో సమర్థంగా అనుసంధానించాలని పేర్కొన్నారు. లోపభూయిష్ట ఉత్పత్తులు, సేవాలోపాలు, బీమా, బ్యాంకింగ్, గృహనిర్మాణ వివాదాల్లో సామరస్య పరిష్కారానికి అవకాశముందన్నారు.నల్సార్ ఉపకులపతి ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు, వెబ్‌న్యాయ్ సీఈవో విశ్వమ్ జిందాల్ ఆన్‌లైన్ వివాద పరిష్కార వ్యవస్థ ప్రతిపాదనను వివరించారు. అనంతరం వినియోగదారుల హక్కులు, వివాద పరిష్కారంపై రూపొందించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో మధ్యవర్తిత్వం ద్వారా ఆరోగ్య బీమా క్లెయిమ్ వివాదం పరిష్కారమై, సంబంధిత పాలసీదారులకు బీమా సంస్థ రూ.12,32,104 చెల్లించింది. కార్యక్రమంలో పంచాక్షరి, సత్యేంద్ర, దేవేందర్, శ్యామ్ ప్రసాద్, జిల్లా వినియోగదారుల కమిషన్ల అధ్యక్షులు, సభ్యులు, న్యాయవాదులు, న్యాయవిద్యార్థులు పాల్గొన్నారు.

చీకట్లను జయించే సంకల్పానికి ప్రతీక దీపావళి: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

దీపావళి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశమంతటా వెలుగులు నింపే ఈ పండుగ చీకట్లను అధిగమించే సంకల్పానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.దీపావళి పర్వదినంతోపాటు రానున్న రోజులు ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, శాంతి, సిరిసంపదలు తీసుకురావాలని ఆకాంక్షించారు. తాను దీపావళిని ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటానని, గత సంవత్సరాల మాదిరిగానే ఈసారి కూడా దేశ వీర సైనికులతో కలిసి పండుగ జరుపుకునే సంప్రదాయాన్ని కొనసాగిస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా దీపావళి శుభాకాంక్షల వీడియో సందేశాన్ని ప్రధాని సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో పంచుకున్నారు.

ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపడమే దీపావళి అసలైన స్ఫూర్తి!:గవర్నర్

-ప్రేమానురాగాలు, సేవాభావం, పరస్పర సహకారంతో పండుగ జరుపుకోవాలి
స్వదేశీ ఉత్పత్తులను, సంప్రదాయ కళాకారులను ప్రోత్సహించాలి
అయోధ్య దీపోత్సవం స్ఫూర్తి తో ప్రతి ఇంటిలోనూ దీపాలు వెలిగించడం ఒక సంప్రదాయంగా మారాలి
తెలంగాణ ప్రజలకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దీపావళి శుభాకాంక్షలులి
-లోక్‌భవన్ పరివారంతో గవర్నర్ దంపతుల దీపావళి సంబరాలు.
- ఉద్యోగులకు మిఠాయిలు ,కానుకల పంపిణీ



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,

నవంబర్ 7: దీపావళి అంటే కేవలం మన ఇళ్లలో దీపాలు వెలిగించుకోవడం మాత్రమే కాదని, ఇతరుల జీవితాల్లోనూ ఆనంద జ్యోతులు నింపడమే పండుగ అసలైన స్ఫూర్తి అని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. మన సంతోషాలను ఇతరులతో పంచుకుంటూ, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలిచినప్పుడే పండుగకు నిజమైన సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రేమానురాగాలు, సేవాభావం, పరస్పర సహకారం, సానుకూల ఆలోచనలు, స్వదేశీ సంకల్పంతో దీపావళిని జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

శనివారం సాయంత్రం లోక్‌భవన్‌లో ఘనంగా నిర్వహించిన ముందస్తు దీపావళి వేడుకల్లో గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా, వారి సతీమణి జానకి శుక్లా లోక్‌భవన్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మమేకమయ్యారు.

అధర్మం పై ధర్మం సాధించిన విజయాలకు గుర్తుగా గవర్నర్ అధికారులతో కలిసి
క్రాకర్ లు కాల్చారు.

ఈ సందర్భంగా ఉద్యోగులకు పండుగ కానుకలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు సైతం గవర్నర్ దంపతులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా గవర్నర్ ఉద్యోగులు , సిబ్బందికి దీపావళి పండుగ సందేశాన్ని ఇచ్చారు

చీకటిపై వెలుగు.. అజ్ఞానంపై జ్ఞానం.. చెడుపై మంచి విజయం

దీపావళి చీకటిపై వెలుగు, అజ్ఞానంపై జ్ఞానం, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని గవర్నర్ పేర్కొన్నారు. 'శుభం కరోతి కల్యాణం ఆరోగ్యం ధనసంపద...' అనే ప్రార్థనను ప్రస్తావిస్తూ, దీపజ్యోతి శుభం, ఆరోగ్యం, ఐశ్వర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించే పవిత్ర పర్వదినం దీపావళి అని వివరించారు. శత్రువుల నాశనం కోరుకోవడం కంటే ద్వేషభావాలు, ప్రతికూల ఆలోచనలు తొలగిపోవాలని ప్రార్థించడమే దీపావళి సందేశమని అన్నారు. ఒక చిన్న దీపం చీకటిని తొలగించినట్లే, సానుకూల ఆలోచనలు, సద్భావన సమాజంలోని ప్రతికూలతలను దూరం చేయగలవని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, సుఖశాంతులు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

ఇతరుల జీవితాల్లోనూ వెలుగులు నింపాలి

దీపావళి స్ఫూర్తి మన జీవితాలకు మాత్రమే పరిమితం కాకుండా, ఇతరుల జీవితాల్లోనూ వెలుగులు నింపాలని గవర్నర్ అన్నారు. సమాజంలోని పేదలు, నిరుపేదలు, కష్టాల్లో ఉన్నవారితో సంతోషాలను పంచుకోవాలని సూచించారు. ఒక చిన్న పలకరింపు, ఆత్మీయంగా పలికే ఓదార్పు మాట కూడా ఇతరులకు ఎంతో ఆనందాన్ని, మానసిక ధైర్యాన్ని అందించగలవని పేర్కొన్నారు. అయోధ్యలో నిర్వహిస్తున్న ఘనమైన దీపోత్సవ వేడుకల్లో సుమారు 30 లక్షల దీపాలను వెలిగిస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రతి ఇంటిలోనూ దీపాలు వెలిగించడం ఒక సంప్రదాయంగా మారాలని ఆకాంక్షించారు. మట్టి ప్రమిదల వినియోగంతో స్వదేశీ కళాకారులకు ప్రోత్సాహం

స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గవర్నర్ అన్నారు. అయోధ్య దీపోత్సవం సందర్భంగా మట్టి ప్రమిదలకు పెరిగిన డిమాండ్ పరిసర గ్రామాల్లోని సంప్రదాయ కుమ్మరులకు ఏడాది పొడవునా ఉపాధి కల్పిస్తోందని పేర్కొన్నారు. కొవ్వొత్తులకు బదులుగా మట్టి ప్రమిదలను వినియోగించడం ద్వారా స్థానిక కళాకారులు, సంప్రదాయ చేతివృత్తుల వారికి చేయూతనివ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పండుగల వెనుక ఉన్న అంతరార్థాన్ని తెలుసుకొని, మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వేడుకలు జరుపుకోవాలని సూచించారు.

సురక్షితంగా దీపావళి జరుపుకోవాలిలి

ఆదివారం రుపుకోనున్న దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పాటు సురక్షితంగా జరుపుకోవాలని గవర్నర్ సూచించారు. ముఖ్యంగా పిల్లల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, బాణసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

సమయపాలన, క్రమశిక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

నిత్యజీవితంలోనే కాకుండా ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలోనూ సమయపాలన, క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని గవర్నర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను అంకితభావంతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. సమయపాలన, క్రమశిక్షణలో పోలీసు, సైనిక సిబ్బంది ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి జరుపుకుంటారని అన్నారు. గవర్నర్ ప్రత్యేక చొరవతో లోక్ భవన్ లో లోక్ భవన్ ఉద్యోగులతో మమేకమై పెద్ద ఎత్తున దీపావళి వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్, వారి సతీమణి అపర్ణ, సంయుక్త కార్యదర్శి శ్రీ కె. శశికిరణాచారి, ఏడీసీ కాంతి లాల్, అమన్ కుందూ, ఓఎస్డీ శేషగిరిరావు, డిప్యూటీ సెక్రటరీ జి. పల్లవి, అసిస్టెంట్ సెక్రటరీ కె మురళీ చార్యులు,ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం తదితరులు పాల్గొన్నారు.

హొరైజన్ యూరప్‌లో భారత్ భాగస్వామ్యానికి చర్చలు పూర్తి

పరిశోధన, సాంకేతిక సహకారంలో భారత్--ఈయూ కీలక ముందడుగు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

ఐరోపా సమాఖ్య ప్రతిష్ఠాత్మక పరిశోధన, ఆవిష్కరణల కార్యక్రమం 'హొరైజన్ యూరప్'లో భారత్ భాగస్వామ్యానికి సంబంధించిన చర్చలు విజయవంతంగా ముగిశాయి. ఇరుపక్షాల మధ్య దీర్ఘకాలిక పరిశోధన సహకారానికి సంస్థాగత వ్యవస్థను బలోపేతం చేసే కీలక పరిణామంగా ఇది నిలవనుంది.

ఈ భాగస్వామ్యంతో భారత పరిశోధకులు, విద్యాసంస్థలు, పరిశ్రమలు సంయుక్త పరిశోధన ప్రాజెక్టుల ద్వారా కార్యక్రమంలోని నిధుల అవకాశాలకు దరఖాస్తు చేసుకునేందుకు వీలు కలుగుతుంది. ఐరోపా పరిశోధన బృందాలతో కలిసి పనిచేయడంతోపాటు అత్యాధునిక పరిశోధన మౌలిక వసతులను వినియోగించుకునే అవకాశాలు విస్తరిస్తాయి. పరిశోధకుల పరస్పర రాకపోకలు, కీలక సాంకేతికతలు, ప్రమాణాలు, పరిష్కారాల సంయుక్త అభివృద్ధికి దోహదపడనుంది.

హొరైజన్ యూరప్ రెండో స్తంభంలోని ఆరోగ్యం, డిజిటల్ సాంకేతికతలు, పరిశ్రమలు, అంతరిక్షం, వాతావరణం, ఇంధనం, రవాణా, ఆహారం, జీవ ఆర్థిక వ్యవస్థ వంటి రంగాలు భారత పరిశోధన ప్రాధాన్యాలకు అనుగుణంగా ఉన్నాయి. వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో దేశ ఆవిష్కరణల వ్యవస్థకు ఈ సహకారం బలం చేకూర్చనుంది.

ఈ ఏడాది జనవరి 27న జరిగిన భారత్--ఈయూ శిఖరాగ్ర సమావేశం అనంతరం భాగస్వామ్య అవకాశాల పరిశీలన ప్రారంభమైంది. జూలై 15న బ్రస్సెల్స్‌లో జరిగిన వాణిజ్య, సాంకేతిక మండలి మంత్రుల సమావేశం ఫలితంగా అధికారిక చర్చలకు శ్రీకారం చుట్టారు.

గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కేంద్రంగా హైదరాబాద్

"ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజీ ఎకోసిస్టమ్" బలోపేతంపై ప్రత్యేక దృష్టి
'ఆర్థ ఫిన్‌టెక్' కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

ఫిన్‌టెక్, గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాలకు హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్ లో పరిశోధన, అభివృద్ధి(ఆర్ అండ్ డీ)కి ప్రోత్సాహం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దడంపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఆర్థా ఫిన్‌టెక్ హైదరాబాద్ కార్యాలయాన్ని శనివారం హైటెక్ సిటీలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఐటీ/ఐటీఈఎస్ రంగంలో హైదరాబాద్ సాధించిన అంతర్జాతీయ గుర్తింపును ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్, గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాలకూ విస్తరించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ రైజింగ్--2047 విజన్‌లో భాగంగా పెట్టుబడులకు, ఆవిష్కరణలకు, ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు దేశంలోనే అత్యుత్తమ గమ్యస్థానంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. గ్లోబల్ కంపెనీలు తమ కార్యకలాపాలను హైదరాబాద్ కు విస్తరించేలా "ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజీ ఎకో సిస్టం"ను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. బ్యాంకింగ్-యాజ్-ఏ-సర్వీస్, ఓపెన్ బ్యాంకింగ్ ఏపీఐలు, ఆటోమేటెడ్ ఆన్‌బోర్డింగ్, కేవైసీ/కేవైబీ, ఏఎంఎల్, అంతర్జాతీయ చెల్లింపులు, డిజిటల్ వాలెట్ మౌలిక సదుపాయాలు తదితర ఫైనాన్షియల్ టెక్నాలజీ పరిష్కారాలను ఆర్థా ఫిన్ టెక్ అందిస్తోందని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. కార్యక్రమంలో ఆర్థా ఫిన్ టెక్ సీఈఓ మధు బాబు గడిపాటి, ఆర్మిన్ ఒర్డోడరీ, ఇమాన్యుయేల్ సి. ఫెర్నాండెస్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి--కృష్ణా నదుల అనుసంధానమే నల్గొండ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం: కల్వకుంట్ల కవిత

డిండి రిజర్వాయర్ వద్ద నీటిపారుదల ప్రాజెక్టులపై ప్రజెంటేషన్.. ఏదుల నుంచి డిండికి నీళ్లు తీసుకురావడం సాధ్యం కాదని వ్యాఖ్య

నల్గొండ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

గోదావరి, కృష్ణా నదుల అనుసంధానంతోనే నల్గొండ జిల్లాలో నెలకొన్న నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. డిండి ఎత్తిపోతల పథకానికి ఏదుల నుంచి నీటిని తరలిస్తామంటూ ప్రభుత్వం చెబుతున్న ప్రతిపాదన ఆచరణలో అనేక సాంకేతిక, భౌగోళిక సమస్యలతో కూడుకున్నదని పేర్కొన్నారు. డిండి రిజర్వాయర్ వద్ద నీటిపారుదల ప్రాజెక్టులపై ప్రజెంటేషన్ ఇచ్చిన ఆమె.. నల్గొండ జిల్లాకు గోదావరి జలాలను తీసుకురావడమే దీర్ఘకాలిక పరిష్కారమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఏదుల నుంచి డిండికి నీళ్లు తీసుకురావడం అంత సులభం కాదన్నారు. శ్రీశైలం నుంచి పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకే రెండు టీఎంసీల నీటిని తరలించే పరిస్థితి లేదని, అలాంటప్పుడు అదనంగా నీటిని తీసుకెళ్లే ప్రతిపాదన ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ఎల్లూరు పంపుహౌస్ డిజైన్‌ను ఓపెన్ కట్ నుంచి అండర్‌గ్రౌండ్ విధానానికి మార్చడం వల్ల పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని ఆరోపించారు.

ఎల్లూరు పంపుహౌస్‌లో నీటిని తీసుకునే స్థాయిని 800 అడుగుల నుంచి 820 అడుగులకు పెంచారని, అప్రోచ్ చానల్ పొడవును 140 మీటర్ల నుంచి 50 మీటర్లకు తగ్గించారని వివరించారు. అక్కడ చేపట్టిన బ్లాస్టింగ్‌ల కారణంగా కల్వకుర్తి పంపుహౌస్‌లో ఒక మోటారు దెబ్బతిన్నదని, ఇన్నేళ్లయినా దాన్ని పునరుద్ధరించలేదని పేర్కొన్నారు. ఇప్పుడు మరో 0.6 టీఎంసీల నీటి కోసం కొత్తగా పంపుహౌస్ నిర్మాణం చేపడితే కల్వకుర్తి, పాలమూరు ప్రాజెక్టులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

బస్వాపూర్ మీదుగా గోదావరి జలాల తరలింపు

డిండి ఎత్తిపోతల పథకానికి నీటి వనరును నిర్ణయించే ముందు సమగ్ర సర్వే, స్పష్టమైన సోర్స్ పాయింట్ ఉండాలని కవిత అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిసార్లు సర్వేలు చేసినా తుది నిర్ణయానికి రాలేదని, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం ఎలాంటి సమగ్ర సర్వే, జీవో లేకుండానే ఏదుల నుంచి నీళ్లు తీసుకొస్తామని చెబుతోందని విమర్శించారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా సుమారు 80 శాతం పూర్తయిన బస్వాపూర్ రిజర్వాయర్‌ను పూర్తి చేసి, గోదావరి జలాలను నల్గొండకు తరలించాలని సూచించారు. మల్లన్నసాగర్ నుంచి బస్వాపూర్ మీదుగా ఉల్పరకు నీటిని తీసుకెళ్లే అవకాశం ఉందని, ఈ మార్గంలో సుమారు 110 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటుందని తెలిపారు. బస్వాపూర్‌ను పూర్తి చేస్తే శివన్నగూడెం రిజర్వాయర్‌కు గ్రావిటీ ద్వారా నీటిని తరలించవచ్చని, ప్రత్యామ్నాయంగా కొండపోచంపల్లి నుంచి షామీర్‌పేట మీదుగా కూడా గోదావరి జలాలను తీసుకెళ్లవచ్చని వివరించారు.

గోదావరి జలాలను వినియోగించుకోకుండా కృష్ణా జలాల కోసం రెండు జిల్లాల మధ్య వివాదాన్ని సృష్టించడం సరికాదన్నారు. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే ఈ ప్రాంతమంతా నదీ జలాలతో సస్యశ్యామలం కావాలని పేర్కొన్నారు. జిల్లాలో అవసరమైన చోట రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.



పెండింగ్ ప్రాజెక్టులపై ప్రభుత్వ నిర్లక్ష్యం

రాష్ట్రంలో 80 శాతం వరకు పూర్తయిన ప్రాజెక్టులను పూర్తి చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని కవిత ఆరోపించారు. ముందుగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. బస్వాపూర్, శివన్నగూడెం, కిష్టరాయపల్లి వంటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని కోరారు.

మేడిగడ్డ వద్ద కన్నెపల్లి పంపుహౌస్‌ను వినియోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రతిపాదనల కంటే ఇప్పటికే ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. గోదావరి నుంచి ఏటా భారీగా నీరు సముద్రంలో కలుస్తున్నప్పటికీ తెలంగాణ అవసరాలకు ఆ నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతున్నామని అన్నారు.

గోదావరి--కృష్ణా నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలోని నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవచ్చని, గోదావరి--కావేరి అనుసంధానాన్ని తుపాకులగూడెం వద్ద చేపట్టేలా చూడాలని అభిప్రాయపడ్డారు. నాగార్జునసాగర్ పరిధిలోని పెండింగ్ ప్రాజెక్టులను కూడా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

రెండు జిల్లాల మధ్య వివాదం సృష్టించవద్దు

ఏదుల నుంచి ఉల్పరకు నీటిని తరలిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఇందుకు అవసరమైన భూసేకరణ కూడా ఇప్పటివరకు ప్రారంభం కాలేదని కవిత అన్నారు. సర్వేలు, అనుమతులు, భూసేకరణ, నిర్మాణ పనులు పూర్తయ్యేలోగా ఎంత సమయం పడుతుందని ప్రశ్నించారు. నీటి సమస్యను పరిష్కరించకుండా మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల ప్రజల మధ్య వివాదం సృష్టిస్తున్నారని విమర్శించారు.

ఏదుల నుంచి నీటిని తరలిస్తే తమ భూములు కోల్పోతామని కొన్ని గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రజల సమస్యలపై పోరాటం చేయడంతోపాటు వాటికి పరిష్కార మార్గాలను కూడా సూచించడమే తమ విధానమని చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాల్లో తాను కూడా భాగస్వామిగా ఉన్నందుకు క్షమాపణలు చెబుతున్నానని కవిత పేర్కొన్నారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలోనూ గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై తమ పార్టీ అభ్యంతరాలు వ్యక్తం చేసిందన్నారు.

ఫ్లోరైడ్ సమస్యకు గోదావరి జలాలే పరిష్కారంలి

నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య పూర్తిగా తొలగాలంటే తాగునీరు, సాగునీటి అవసరాలకు నదీ జలాలను అందుబాటులోకి తీసుకురావాలని కవిత అన్నారు. రెండు నెలల క్రితం మరో ఫ్లోరైడ్ కేసు నమోదైన నేపథ్యంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నిపుణులతో చర్చించి ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు.

గోదావరి, కృష్ణా నదుల అనుసంధానంతోపాటు జిల్లాలో అవసరమైన ప్రాంతాల్లో రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే ముందుగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పారు.

రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలి

రానున్న రోజుల్లో కరువు పరిస్థితులు తీవ్రంగా మారే ప్రమాదం ఉందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. పంటలు వేయవద్దని సూచిస్తున్న ప్రభుత్వం రైతులకు ఎలాంటి నష్టపరిహారం అందిస్తుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. పంటలు నష్టపోయే రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని కోరారు. రైతులకు సాగునీరు, యూరియా సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.

జిల్లాలో రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉందని, దేవరకొండ--డిండి మార్గం సింగిల్ రోడ్డుగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని ఇతర ప్రజా సమస్యలపైనా ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు.

బీఆర్ఎస్‌పై విమర్శలు.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు కోరిన కవిత

ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని కవిత విమర్శించారు. ముఖ్యమంత్రిని రేసుగుర్రం అనుకుంటే కీలుగుర్రంగా మారిపోయారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌ను నాన్ పెర్ఫార్మింగ్ అసెట్‌గా అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, సమస్యలకు పరిష్కారాలు సూచిస్తున్నది తమ పార్టీయేనని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. తమ పార్టీ బృందం చిన్నదైనా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తోందన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజల కోసం పోరాడుతున్న తమ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి గెలిపించాలని కవిత విజ్ఞప్తి చేశారు.

కాచం సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన కవిత

కాచం బిక్షమయ్యకు నివాళి.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

నల్గొండ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:



తెలంగాణ ఉద్యమకారుడు కాచం సత్యనారాయణ తండ్రి కాచం బిక్షమయ్య అకాల మరణం నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారి కుటుంబాన్ని పరామర్శించారు. నల్గొండ జిల్లా అమ్మనబోలు గ్రామంలోని సత్యనారాయణ నివాసానికి వెళ్లి, దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా బిక్షమయ్యకు కవిత నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తండ్రిని కోల్పోయిన సత్యనారాయణను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కుటుంబంలో ఆత్మీయుడిని కోల్పోయిన బాధలో ఉన్న సభ్యులను పలకరించి, వారికి ఓదార్పునిచ్చారు.

తెలంగాణ ఉద్యమంలో భాగస్వామిగా ఉన్న సత్యనారాయణ కుటుంబంలో చోటుచేసుకున్న విషాదం నేపథ్యంలో కవిత స్వయంగా వారి నివాసానికి చేరుకున్నారు. బిక్షమయ్య మరణంతో శోకసంద్రంలో ఉన్న కుటుంబానికి సానుభూతి తెలియజేయడం, బాధను పంచుకోవడం ఈ పరామర్శలో ప్రధానంగా నిలిచాయి. సత్యనారాయణతోపాటు ఇతర కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు.

అకాల మరణంతో ఆత్మీయుడిని కోల్పోయిన కుటుంబానికి ఈ సమయంలో ఓదార్పు, మనోధైర్యం ఎంతో అవసరం. ఈ నేపథ్యంలో కవిత కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి వారిని పలకరించారు. బిక్షమయ్యకు నివాళులర్పించడం ద్వారా ఆయన పట్ల గౌరవాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల దుఃఖంలో పాలుపంచుకుంటూ వారికి ప్రగాఢ సానుభూతిని అందించారు.అమ్మనబోలులో జరిగిన ఈ పరామర్శ సందర్భంగా సత్యనారాయణ కుటుంబానికి కవిత సంఘీభావం తెలిపారు. తండ్రి మరణంతో బాధలో ఉన్న సత్యనారాయణను ఓదార్చడంతోపాటు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బిక్షమయ్య మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబాన్ని పరామర్శించి వారికి మానసిక స్థైర్యం కల్పించారు.

ఎస్.ఐ.ఆర్-2026 జాబితాలో చోటు పొందని ఓటర్లకు మరో అవకాశం కల్పించాలి,

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి,



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 జాబితాలో చోటు పొందని అర్హత గల ఓటర్లకు మరొక అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన, డూప్లికేట్ కేటగిరీలలో గుర్తించబడి, ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని ఓటర్లకు తుది ఓటరు జాబితాలో పేరు చేర్చుకునేందుకు మరో అవకాశం కల్పించాలని ఎన్నికల సంఘం నిర్ణయించిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో అర్హులైన ఓటర్ల జాబితాను ప్రదర్శించాలని, ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. సంబంధిత బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి అర్హులైన ఓటర్లను సంప్రదించి, ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి వాటిని సమర్పించే విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే నివాసం మారకుండా ఉన్న ఓటర్లు సంబంధిత ప్రకటనతో పాటు ఎన్యుమరేషన్ ఫారాన్ని సమర్పించవచ్చని, రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మారిన వారు కొత్త చిరునామా, అసెంబ్లీ నియోజకవర్గ వివరాలతో సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అన్‌లైన్ ద్వారా ఈ ఎస్ ఐ నెట్ యాప్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రక్రియపై విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రతి అర్హులైన ఓటరుకు అవకాశం కల్పించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈ నెల 21వ తేదీలోగా ప్రక్రియను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని తెలిపారు.

ఎ.ఎస్.డి.డి. కేటగిరీలలో గుర్తించబడి ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని ఓటర్లకు మరో అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనుబంధం ఎ ద్వారా ఓటర్లు తమ పేరు, ఓటరు గుర్తింపు సంఖ్య, చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలు తదితర సమాచారంతో కూడిన ఎన్యుమరేషన్ ఫారాన్ని సమర్పించాలని, అనుబంధం బి ద్వారా గతంలో ఎన్యుమరేషన్ ఫారం సమర్పించలేకపోయినా, ప్రస్తుతం అదే చిరునామాలో నివసిస్తున్న ఓటర్లు ఫారం సమర్పించలేకపోయిన కారణాన్ని వివరిస్తూ ఈ ప్రకటన పత్రాన్ని సమర్పించాలని తెలిపారు. అనుబంధం సి ద్వారా రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మారిన ఓటర్లు తమ పాత చిరునామా, కొత్త చిరునామా, అసెంబ్లీ నియోజకవర్గ వివరాలతో పాటు నివాస ధ్రువీకరణ పత్రాన్ని జతచేసి ఈ ప్రకటన పత్రాన్ని సమర్పించాలని తెలిపారు. సంబంధిత ఈ ఆర్ ఓ/ఏ ఈ ఆర్ ఓ/బి ఎల్ ఓ అధికారులకు ఈ పత్రాలను సమర్పించవచ్చని, యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో కొత్త నమోదు కోసం ఫారం-6 సమర్పించిన వారు తిరిగి ఎన్యుమరేషన్ ఫారం సమర్పించవలసిన అవసరం లేదని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరుకు అవకాశం కల్పించేలా బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని, ఈ ప్రక్రియను మీరు నేత గదువులోగా పూర్తి చేయాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా జిల్లాలో 1.15 లక్షల మంది ఎ.ఎస్.డి.డి. ఓటర్లను గుర్తించడం జరిగిందని, సంబంధించిన జాబితాలను ఇప్పటికే సంబంధిత బూత్ స్థాయి అధికారులకు అందించడం జరిగిందని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించే ప్రక్రియపై జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, గడువు పొడిగింపు, దరఖాస్తుల సమర్పణ విధానంపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎ ఎస్ డి డి జాబితాలో ఉన్న ఓటర్లను సంప్రదించి, వారికి అనుబంధ ఫారాలను అవసరాన్ని బట్టి ప్రకటన పత్రాల సమర్పణ విధానాన్ని వివరించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరుకు తుది ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే అవకాశం కల్పించేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేజీకేఎస్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా జనగాని ప్రవీణ్ గౌడ్

ఎల్కతుర్తి మండల కన్వీనర్‌గా గోడిశాల అర్జున్ గౌడ్



తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) హనుమకొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా జనగాని ప్రవీణ్ గౌడ్, ఎల్కతుర్తి మండల కన్వీనర్‌గా గోడిశాల అర్జున్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. సంఘానికి అందిస్తున్న సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపిన ప్రవీణ్ గౌడ్, అర్జున్ గౌడ్‌లు సంఘం అభివృద్ధికి, గీత కార్మికుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు.

పెండింగ్ దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారంలో వేగం పెంచాలి,

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి, ఆర్.డి.ఓ. శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ జి.ఓ. నెం. 76 క్రింద వచ్చిన దరఖాస్తుల పురోగతి, జి.ఓ. నెం. 59 దరఖాస్తుల పరిష్కారం, భూసేకరణ ప్రక్రియ, భూ భారతి ఫైళ్ల పరిష్కారం, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించారు. ఆయా అంశాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఫైళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ సంబంధిత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై కమిషనర్ క్షేత్రస్థాయి తనిఖీలు.. అధికారులకు కీలక ఆదేశాలు

చెత్త తొలగింపు నుంచి రోడ్ల మరమ్మతుల వరకు నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరిక
ఉప్పల్ సర్కిల్‌లో పౌర సేవలపై ప్రత్యేక పర్యవేక్షణ.. రాంకీ సిబ్బందికి దిశానిర్దేశం





నగరంలో పారిశుద్ధ్యం, రహదారుల భద్రత, పౌర మౌలిక సదుపాయాల మెరుగుదలకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశించారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలో కమిషనర్ పర్యటించి వివిధ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు, రహదారులు, వీధి దీపాలు, ఇతర పౌర సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు, రాంకీ సంస్థ ప్రతినిధులకు పలు కీలక సూచనలు చేశారు.

రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్త తొలగింపు కేంద్రాలను పూర్తిస్థాయిలో శుభ్రం చేసి, నిర్ణీత సమయంలో చెత్తను తరలించాలని ఆదేశించారు. చెత్త తొలగించిన అనంతరం ఆయా ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. ప్రతిరోజూ చెత్త తొలగింపు కేంద్రాలను పర్యవేక్షించడంతో పాటు పనులు పూర్తయినట్లు ధ్రువీకరించిన నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు.

పారిశుద్ధ్య కార్మికుల గైర్హాజరుపై దృష్టి సారించి, అవసరమైన మేరకు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్లు, ఫుట్‌పాత్‌లు, నాలాల కంచెల వెంట పెరిగిన పిచ్చిమొక్కలు, పొదలను తొలగించాలని సూచించారు. వీధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని, పగటిపూట అనవసరంగా వీధి దీపాలు వెలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అనుమతులు లేని నిర్మాణాలు, ఆక్రమణలను నిబంధనల ప్రకారం తొలగించాలని, రహదారుల అంచుల్లో పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలను వెంటనే తరలించాలని ఆదేశించారు. నాలా పరిసర ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న గుంతల పూడ్చివేత, రోడ్ల మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

పౌర సేవల్లో స్పష్టమైన మార్పు కనిపించేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేపట్టాలని కమిషనర్ పేర్కొన్నారు. వివిధ విభాగాల మధ్య సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా జవాబుదారీతనంతో వ్యవహరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణ, సకాలంలో చర్యలు, మెరుగైన పౌర మౌలిక సదుపాయాలే లక్ష్యంగా మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు చేపడుతున్నట్లు ఈ తనిఖీ ద్వారా స్పష్టమవుతోంది.

దివ్యాంగుల సాధికారత కృషికి రాష్ట్ర స్థాయి పురస్కారాల కొరకు దరఖాస్తుల స్వీకరణ,

జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్,



దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారతకు విశేష కృషి చేసిన వ్యక్తులు, సంస్థలకు ప్రభుత్వం అందించే రాష్ట్ర స్థాయి పురస్కారాల కొరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందని, ఈ సందర్భంగా దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారత కోసం విశేష కృషి చేసిన ఉత్తమ వ్యక్తులు స్వచ్ఛంద సంస్థలకు రాష్ట్ర స్థాయి పురస్కారాలను ప్రధానం చేసి సత్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, సేవకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ పురస్కారాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు విధానం, నమూనా, పురస్కారాలకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాల కొరకు అధికారిక వెబ్‌సైట్ https://depwdsctgp.telangana.gov.in లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలోని అర్హులైన వ్యక్తులు, సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్దేశిత నమూనాలో అవసరమైన ధృవీకరణ పత్రాలను జతచేసి ఈ నెల 16వ తేదీలోగా జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

కరువు దెబ్బకు ఎండిన వరి పంటలు.. క్షేత్రస్థాయిలో పంట నష్టం నమోదు




నాంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించిన నేపథ్యంలో మండల పరిధిలోని శర్బాపురం రెవెన్యూ పరిధిలో కరువు ప్రభావిత ప్రాంతాల్లో ఎండిపోయిన వరి పంటల నమోదు కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. కరువు పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేశారు.

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ పరిధిలోని పంట పొలాలను సందర్శించి వరి పంటల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. కరువు ప్రభావంతో పంటలు ఏ మేరకు దెబ్బతిన్నాయి ఎన్ని ఎకరాల్లో పంట నష్టం జరిగింది తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సంబంధిత పంట నష్ట వివరాలను ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేశారు.

కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులకు జరిగిన పంట నష్టాన్ని అధికారికంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి వాస్తవ పరిస్థితులు తెలియజేయడానికి ఈ పంటల నమోదు కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. రైతుల పొలాలను పరిశీలించి పంటల స్థితిగతులను నమోదు చేయడంతో పాటు సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో శర్బాపురం గ్రామ సర్పంచ్ నడింపల్లి యాదగిరి గౌడ్ నామ నాయక్ తండా సర్పంచ్ వడిత్య రాజేందర్ పాల్గొన్నారు. అలాగే రైతులు ఎడుదోడ్ల వెంకట్ రెడ్డి, అడెపు సతీష్ ముదిరాజ్ ఆకులపల్లి లింగస్వామి తదితరులు పాల్గొని తమ పంటల పరిస్థితిని అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులు కరువు కారణంగా వరి పంటలు ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయామని తెలిపారు. పంట నష్టాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని అర్హత ఉన్న రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పంటల నష్టం నమోదు కార్యక్రమాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) గణేష్ గౌడ్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి నిర్వహించారు. పంటల పరిస్థితిని పరిశీలించి రైతులకు సంబంధించిన వివరాలను ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేశారు

కేసును పునర్విచారణ చేయండి నా కొడుకును విడిపించండి అని వేడుకుశీటున్న ఓ తండ్రి ఆవేదన.





మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని లింగ్యా తండాలో ఇటీవల "ఇద్దరు పిల్లలతో బావిలోకి దూకి వివాహిత ఆత్మహత్య " కేసులో తమకు అనుమానాలు ఉన్నాయని వివాహిత భర్త తండ్రి బానోత్ బాబూలాల్ కురవి పోలీస్ స్టేషన్లో పిటిషన్ దాఖలు చేసి ఆనంతరం విలేకరులతో మాట్లాడుతూ తాము పుట్టుకతో కురవి మండలం లింగ్యా తండాలోనే నివసించినా జీవనోపాధి కోసం ప్రస్తుతం హైదరాబాద్ లో నివసిస్తున్నామని, ఇటీవల తమ కోడలు తమ మనువడు మనవరాలిని తీసుకొని బావిలో పడి చనిపోగా అక్కడ విచారణ చేపట్టిన సమయంలో తాము లేమని ఇటీవల తమ కొడుకు తప్పిదం లేకున్నా అక్కడి గ్రామ పెద్దమనుషులు మరికొందరితో కలసి తమ కుమారుడిపై తప్పుడు విషయాలు చెప్పి అకారణంగా జైలుపాలు చేశారని తాము జిల్లా ఎస్పీ గారిని, డీఎస్పీ గారిని, సీఐ గారిని కలసి తమ గోడు వెళ్ళబోసుకుని కేసును పునర్విచారణ చేసి దోషులపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని,తన కొడుకుకు భార్య ఇద్దరు పిల్లలు మరణించి మానసిక క్షోభ అనుభవిస్తుండగా ఇప్పుడు ఉన్న ఒక్క కూతురుకు కూడా తండ్రి ప్రేమ లేకుండా చేస్తున్నారని పోలీస్ అధికారులు తమకు న్యాయం చేస్తారని నమ్మకం తమకుందని చివరికి న్యాయం గెలుస్తుందని బానోత్ బాబూలాల్ ఆవేదన వ్యక్తం చేస్తూ తమకు న్యాయం జరిగే వరకూ తమ న్యాయ పోరాటం ఆగదని తెలిపారు.

ప్రజా శ్రేయస్సులో భాగంగా బియ్యం ధరల నియంత్రణ,

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,



ప్రజా శ్రేయస్సులో భాగంగా ప్రభుత్వం బియ్యం ధరల నియంత్రణ చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని బెల్లంపల్లి డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రభుత్వ నిర్ణీత ధరకే విక్రయాలు జరిగేలా రెవెన్యూ, పౌర సరఫరాల శాఖల అధికారులతో ఆకస్మిక తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు. 26 కిలోల బరువుతో కూడిన బి.పి.టి. న్యూ రైస్ బ్యాగ్ ను 1 వేయి 326 రూపాయలు, పాత బియ్యంను 1 వేయి 612 రూపాయలు, హెచ్.ఎం.టి. స్టీమ్ బియ్యం బస్తా 1 వేయి 872 రూపాయలు, జై శ్రీరామ్ పాత బియ్యం 2 వేల 28 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయాలు జరుపాలని నిర్వాహకులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి సర్కార్ కుట్రలు బట్టబయలు: గురుకుల విద్యార్థులకు 'కుక్కపేగు'

గుడ్లలు.. చేనేత కార్మికుల పొట్టకొడుతున్న సీఎం!
ప్రభుత్వ కక్కుర్తి.. పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం!

హైదరాబాద్ నవంబర్ 7

రీసైకిల్డ్, నాణ్యతా లోపించిన బేడీషీట్లు మరియు కార్పెట్లలో కోట్ల రూపాయల కుంభకోణం
చేనేత కార్మికుల పొట్ట కొట్టి, గుజరాత్ బాబులకు టెండర్ల కట్టబెట్టుడు దారుణం
హైకోర్టు తీర్పును తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ సంచలన ఆరోపణలు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన ముగిసి పూర్తిగా పోలీస్ రాజ్యం కొనసాగుతోందని, ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు బనాయించి అణచివేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమై, ఆఖరికి గురుకుల విద్యార్థులు, చేనేత కార్మికుల పొట్టకొట్టేలా అక్రమాలకు పాల్పడుతోందని ఆధారాలతో సహా బట్టబయలు చేశారు. ఈ ప్రెస్ మీట్‌లో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, బీఆర్ఎస్ నేత రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.
1. పోలీసుల వేధింపులు – అక్రమ కేసులు:
పేదింటి బిడ్డ, విద్యార్థి ఉద్యమ నాయకుడు, మాజీ షీప్స్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి జైలుపాలు చేయాలని చూశారు.
బిఆర్ఎస్ లీగల్ టీం పోరాడి ఆయనకు బెయిల్ తెప్పించింది.
ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకునే పోలీసులు.. ప్రభుత్వానికి తొత్తులుగా మారి అడ్డమైన కేసులు పెట్టడం మానుకోవాలని, లేదంటే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.
2) గురుకుల విద్యార్థుల బెడ్ షీట్లలో కోట్ల రూపాయల కుంభకోణం:
గురుకుల విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న వసతి సామగ్రిలో భారీ అవినీతి జరుగుతోంది. చేనేత కార్మికులు ఎంతో కష్టపడి తయారు చేసే నాణ్యమైన కార్పెట్లు, బెడ్ షీట్లను పక్కనబెట్టారు.
గుజరాత్ బేస్డ్ ప్రైవేట్ కంపెనీల (మఫత్లాల్ తదితర) ద్వారా రీసైకిల్డ్, నాణ్యత లేని పాత గుడ్డల వస్తువులను సరఫరా చేస్తూ కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడ్డారు.
కేవలం రూ.150 ఖరీదు చేసే నాసిరకం రీసైకిల్డ్ క్లాత్/కుక్కపేగుల లాంటి వస్తువులను రూ.400+ ధరలకు కొనుగోలు చేస్తూ ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు.
3) రేవంత్ రెడ్డికి సవాల్ – "మీ మనవడికి, మీ కోటుకు సరిపోతాయా?":
పాత బట్టలను రీసైకిల్ చేసి తయారు చేసిన ఆ నాసిరకం బ్లాంకెట్లు, బెడ్ షీట్లను రేవంత్ రెడ్డి తన మనవడికి కప్పుతాడా? అని దాసోజు శ్రవణ్ నిలదీశారు.
రేవంత్ రెడ్డికేమో ఇంద్ర భవనాలు, పట్టు తివాచీలు కావాలి కానీ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ పేదింటి బిడ్డలకు మాత్రం కనీసం కాటన్ బెడ్ షీట్లు కూడా ఇవ్వరా అని మండిపడ్డారు.
అసెంబ్లీలో స్పీకర్ వేసుకునే ఖరీదైన కోట్ లాంటి గుడ్డలు గురుకుల పిల్లలకు ఇస్తున్నామని సీఎం చెప్పడం హాస్యాస్పదమని కావాలంటే ఆ టెయిలర్ బిల్లులు తాను ఇస్తానని, ఆ పాత గుడ్డలతో రేవంత్ రెడ్డి కోటు కుట్టించుకుంటాడా అని ఎద్దేవా చేశారు.
4) చేనేత కార్మికుల పొట్టకొడుతున్న సర్కార్:
టెస్కో (ఢూజూ) ద్వారా చేనేత కార్మికులకు కేటాయించాల్సిన టెండర్లలో కోత పెట్టి, సగం వాటాను గుజరాత్ కంపెనీలకు కట్టబెట్టారు.
ఇప్పటికే రాష్ట్రంలో 54 మంది చేనేత కార్మికులు ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకుంటే, వారిని ఆదుకోవాల్సింది పోయి గుజరాత్ గుత్తేదారులకు లబ్ధి చేకూరుస్తున్నారు.
హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చినా ప్రభుత్వం పట్టించుకోకుండా సెంట్రలైజ్డ్ పీఎంయూ (ూవీఖ) పేరుతో కమిషన్ల కక్కుర్తికి పాల్పడుతోందని ధ్వజమెత్తారు. ఐఏఎస్ అధికారులు సవ్యసాచి ఘోష్ తదితరులు రేవంత్ రెడ్డి చెప్పుచేతుల్లో పనిచేస్తూ ఈ దోపిడీకి సహకరిస్తున్నారని ఆరోపించారు.
5) ఏక్తామాల్ పేరుతోనూ రియల్ ఎస్టేట్ దోపిడీ:
కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.200 కోట్ల విలువైన 'ఏక్తా మాల్' ప్రాజెక్ట్‌ను, లెదర్ లిట్ క్యాప్ వద్ద ఉన్న 6.5 ఎకరాల భూమిని అపర్ణ మరియు వంశీరామ్ బిల్డర్లకు కట్టబెట్టి దోచుకుంటున్నారని విమర్శించారు.
డిమాండ్లు:
హైకోర్టు తీర్పు ప్రకారం తక్షణమే రాబోయే టెండర్లన్నింటినీ టెన్‌కో (ఢూజూ) ద్వారానే కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలనీ
గురుకుల విద్యార్థులకు నాణ్యమైన చేనేత కార్పెట్లు, బెడ్ షీట్లను మాత్రమే అందించాలి.
సెంట్రలైజ్డ్ పీఎంయూ ప్రొక్యూర్మెంట్ పేరుతో జరుగుతున్న వేల కోట్ల రూపాయల కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలి. అని పేర్కొన్నారు

కృష్ణా--గుంటూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇప్పటి వరకు 322 ఆన్‌లైన్ దరఖాస్తులు రాక

పోలింగ్ కేంద్రం ఏర్పాటుపై ఉపాధ్యాయ సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



కృష్ణా--గుంటూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఇప్పటివరకు ఆన్‌లైన్ ద్వారా మొత్తం 322 దరఖాస్తులు అందినట్లు అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, మాచర్ల తహసీల్దార్ తెలిపారు. అందిన దరఖాస్తులన్నీ ప్రస్తుతం విచారణ దశలో ఉన్నాయని వెల్లడించారు. ఈ ఎన్నికలకు సంబంధించి మాచర్ల పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించే అంశంపై సమావేశం నిర్వహించారు. అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, తహసీల్దార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.
పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు సంబంధించి అవసరమైన అంశాలపై చర్చించి, తదుపరి చర్యల నిమిత్తం ప్రతిపాదనలు పంపాలని సమావేశంలో నిర్ణయించారు.

పారిశ్రామిక అభివృద్ధికి అనువైన ప్రదేశం కొడంగల్ : =ూ=జు
ఇండస్ట్రియల్ హబ్ లో పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- గొప్ప పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దడం నా బాధ్యత, కల
- 2027 డిసెంబర్ కల్లా శంషాబాద్ నుండి కొడంగల్ వరకు రేడియల్ రోడ్ నిర్మాణం పూర్తి చేస్తాం
- ఈ ప్రాంతంలో భావితరాలకు ఉద్యోగ ఉపాధి అవకాశాల తోపాటు విద్యాసంస్థల ఏర్పాటు కోసం =ూ=జు ఎడ్యుకేషన్ హబ్

హైదరాబాదు నవంబర్ 7



ూజూజూుతీవశ్రీ ==ముఒఅవం ఁ ×అటతీుర్‌తీబషితీవ) పార్క్ ఒన=×ఎజు హబ్ , =×ూజు (=వస్త్రఅశీఅుశ్రీ ×అఒబర్‌తీఅవం ఁ ూఅుశ్రీశ్రీ జువ్‌వతీజూతీఅంవం) ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ఆవిష్కరించారు.

కొడంగల్: కొడంగల్ రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ (రేర్) ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధితో ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 2027 డిసెంబర్ కల్లా శంషాబాద్ నుండి కొడంగల్ వరకు రేడియల్ రోడ్ నిర్మాణం పూర్తవుతుందని, విమానాశ్రయాలకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి మంచి అవకాశాలు ఉంటాయని తెలిపారు.
ఇండస్ట్రియల్ హబ్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా దాదాపు వంద మంది పారిశ్రామికవేత్తలతో సీఎం సమావేశమయ్యారు. కొడంగల్ పరిసర ప్రాంతాలు, హైదరాబాద్ విమానాశ్రయ ప్రాంతం, ఇతర పారిశ్రామిక క్లస్టర్లకు చెందిన ఏరోస్పేస్, రక్షణ రంగం, గ్రీన్ టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధనం, ఉక్కు, రాగి, టెక్స్ టైల్, వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక రంగాల ప్రతినిధులు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహా, వివిధ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.
రేర్ ఇండస్ట్రీయల్ హబ్ తోపాటు చీూ=× (చీవ్‌ఒశీతీఒశీట సమావేశమయ్యారు. కొడంగల్ పరిసర ప్రాంతాలు, హైదరాబాద్ విమానాశ్రయ ప్రాంతం, ఇతర పారిశ్రామిక క్లస్టర్లకు చెందిన ఏరోస్పేస్, రక్షణ రంగం, గ్రీన్ టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధనం, ఉక్కు, రాగి, టెక్స్ టైల్, వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక రంగాల ప్రతినిధులు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహా, వివిధ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.
రేర్ ఇండస్ట్రీయల్ హబ్ తోపాటు చీూ=× (చీవ్‌ఒశీతీఒశీట ూజూజూుతీవశ్రీ ==ముఒఅవం ఁ ×అటతీుర్‌తీబషితీవ) పార్క్ ఒన=×ఎజు హబ్ , =×ూజు (=వస్త్రఅశీఅుశ్రీ ×అఒబర్‌తీఅవం ఁ ూఅుశ్రీశ్రీ జువ్‌వతీజూతీఅంవం) ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ఈ ప్రాంతాన్ని గొప్ప పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దడం తన బాధ్యత మాత్రమే కాకుండా, తన కల అని తెలిపారు. "కొడంగల్ తోనే నా గుర్తింపు, ఆత్మ గౌరవం."
ఈ ప్రాంతం అభివృద్ధికి ఎంతో అనువైన ప్రాంతమని, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే పలు కంపెనీలు ఈ ఇండస్ట్రియల్ హబ్ లో నిర్మాణాలు చేపడుతుండడం, మరిన్ని పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. భావితరాలకు పరిశ్రమల ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాల తోపాటు విద్యాసంస్థల ఏర్పాటు కోసం 250 ఎకరాల్లో కొడంగల్ ఎడ్యుకేషన్ హబ్ రూపుదిద్దుకుంటున్నారు. రేడియల్ రోడ్ నిర్మాణంతో కేవలం 70 నిమిషాల్లో కొడంగల్ చేరుకునే అవకాశం ఉంటుందని, విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టే ముందు మొదటిగా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఇండస్ట్రియల్ పార్క్ ఎంత దూరంలో ఉందో చూస్తారని వివరించారు. రానున్న కాలంలో చందన్ వెల్లి, సీతారాంపూర్, పరిగి, కొడంగల్ ప్రాంతాలు గొప్ప పారిశ్రామిక అభివృద్ధికి నోచుకుంటాయని చెప్పారు.
కొడంగల్ అన్ని రకాలుగా అభివృద్ధికి అనువైన వ్యూహాత్మక ప్రాంతమని, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు తక్కువ దూరంలో ఉండడం విశేషమని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల వనరులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకోసం అధికారులు నిత్యం సహకరించడానికి అందుబాటులో ఉంటారన్నారు.
రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు జరుగుతుందని, టాటా టెక్నాలజీస్ సంస్థ సహకారంతో విద్యార్థులకు శిక్షణ అందుతుందన్నారు. అదే విధంగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ కోర్సులు అందించవచ్చని వివరించారు.

ఒంటిమిట్టలో టీడీపీ విజయోత్సవ సంబరాలు

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంతో శనివారం రాత్రి మండల



టీడీపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఒంటిమిట్ట కోదండరామాలయం వెనుక విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. పార్టీ నేతలు బాణాసంచా పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరాజు, ఎస్వీ రమణ, నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

19వ వార్డు విజేత బండ్ల అనురాధ దంపతులకు అభినందనలు తెలిపిన యాగంటి మల్లిఖార్జునరావు



ఇటీవల జరిగిన మాచర్ల మున్సిపల్ ఎన్నికల్లో 19వ వార్డు నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి, అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించిన బండ్ల అనురాధను, ఆమె భర్త బండ్ల బ్రహ్మంను టీడీపీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అభినందించారు.ఈ సందర్భంగా శనివారం యాగంటి మల్లికార్జున రావు స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన బండ్ల అనురాధ దంపతులను ఆయన శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్లు తినిపించి విజయ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా యాగంటి మల్లికార్జున రావు మాట్లాడుతూ, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ 19వ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ విజయం ప్రజల ఆశీర్వాదానికి, తెలుగుదేశం పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందాలని బండ్ల అనురాధ దంపతులకు ఆకాంక్షించారు.

చిన్న వయసులో తెలుగుదేశం పార్టీ ఎం.పీ.టీ.సీ, లు గెలుపొందారు

పెద్ద ఓ రం పాడు కొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి టిడిపి ఎంపీటీసీ గెలుపు,
చెన్నరాజుపోడు సుంకేసుల. కై రూ న్ టిడిపి గెలుపు



ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు ఎంపీటీసీ గెలుపొందిన కొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి చిన్న వయస్సులో అనే ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై సీనియర్ రాజకీయ నాయకులతో పోటీపడి గెలుపొందారు

చెన్నరాజుపోడు ఎంపీటీసీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై సుంకేసుల కై రూ న్ చిన్న వృత్తిలోనే ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ బీఫామ్ తో సీనియర్ రాజకీయ కుటుంబంతో తలపడి గెలుపొందారు పెద్ద ఊరంపాడు ఎంపీటీసీ పరిధిలోని గ్రామాల ప్రజలకు తెలుగుదేశం పార్టీ నూతన ఎంపీటీసీ కొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎంపీటీసీగా గెలిపించిన ప్రజలందరికీ రుణపడి ఉంటానని ప్రజలు ఆశీర్వదించి గెలిపించిన వారందరికీ ప్రత్యేక దీపావళి శుభాకాంక్షలు ద్వారా కృతజ్ఞతలు తెలిపారు



చెన్నరాజుపోడు నూతన ఎంపీటీసీ గా గెలుపొందిన సుంకేసుల కై రూ న్ చెన్నరాజుపోడు ఎంపీటీసీ పరిధిలోని గ్రామ ప్రజలందరికీ నూతన ఎంపీటీసీగా ప్రత్యేక దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీగా గెలిపించిన ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామములోని ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని గ్రామ అభివృద్ధిని అన్ని విధాల అభివృద్ధి చేద్దామని ప్రజలందరికీ నూతన తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ సుంకేసుల కై రూ న్ ప్రత్యేక దీపావళి శుభాకాంక్షలు ద్వారా ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

పశువేమంల గ్రామాన్ని అభివృద్ధి చేయడమే మా ఉద్దేశం : శర్మ కృష్ణ పద్మ



ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తల్లి గారైన జూలకంటి దుర్గాంబ ఎమ్మెల్యే గా గెలిచిన నాటి నుండి కృష్ణ పద్మ టీడీపీ పార్టీ కి కట్టుబడి ఉన్నామని కృష్ణ పద్మ తెలిపారు. గతంలో. 2019లో నాకు సర్పంచ్ గా నిలబడే వచ్చింది. అప్పట్లో ఉన్న పెద్ద మనుషులు గా చాలామంది అవ్వతాన్న నాయకులు కొంతమంది కలిసి ఈ ఒక్క సారి దోసపాటి అంజయ్య ని సర్పంచ్ గా పెడదాం, నీకు రెండు సంవత్సరాలు సర్పంచ్ పదవి ఇస్తామని, ఇవ్వకుండా మోసం చేశారని, కానీ ఏ రోజు కూడా నిరుత్సాహ పడకుండా తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగుతున్నాం, మా ముఖ్య ఉద్దేశం పశువేముల గ్రామాన్ని అభివృద్ధి చేయడమే అన్నారు.

నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు జరుగుతుంది

టిపిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ గౌడ్

హైదరాబాద్ నవంబర్ 7 జన తెలంగాణ

. నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు జరుగుతుంది అని పేర్కొన్నారు
. చైర్మన్ లతో పాటు.. డైరెక్టర్ ల పదవులు కూడా భర్తీ
. పార్టీలో ఏం జరుగుతుంది అనేది అధిష్టానం కి నివేదిక ఇచ్చా అని
గవర్నర్ కోటా మీజ అభ్యర్థుల ఎంపిక పై ఇంకా చర్చ జరగలేదు
. అధిష్టానం ఒకప్పుడు ఉన్నట్టు లేదు.. నాయకుల పనితీరుపై ఎఐసిసి లో పెద్ద వ్యవస్థ పని చేస్తుంది అని పేర్కొన్నారు
. మూడు రోజులు పార్టీ కార్యక్రమాల నివేదిక డిల్లీకి వెళ్లకుంటే మెసేజ్ వస్తుంది
. రెండు ఎమ్మెల్సీ సీట్ల లో గెలుపు కోసం మంత్రులతో కలిసి ఎమ్మెల్యేలు నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారు అని అన్నారు

కుక్కను తప్పించబోయి స్కూటర్‌పై నుంచి కిందపడి హెడ్ కానిస్టేబుల్ మృతి

పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ అవుట్‌పోస్ట్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కొల్లిపర బాలస్వామి (60) మృతి చెందారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన బాలస్వామి ఈ ఏడాది నుంచే మాచర్ల ఆర్టీసీ బస్టాండ్ అవుట్‌పోస్ట్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పట్టణంలోని 36వ వార్డు లోని రామప్ప గుడి సమీపంలో నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో తన నివాసం నుంచి స్కూటర్ పై విధులకు బయలుదేరారు. మార్గమధ్యలో అకస్మాత్తుగా ఓ కుక్క స్కూటర్‌కు అడ్డురావడంతో దానిని తప్పించే ప్రయత్నంలో ఒక్కసారిగా బ్రేక్ వేశారు. దీంతో స్కూటర్ అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో ఆయన తల వెనుక భాగంలో తీవ్ర గాయాలయ్యాయి.
ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి, బాలస్వామిని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి చేరుకునేలోపే మార్గమధ్యంలో ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది మృతితో

ఆర్టీసీ కార్మికులను చిన్న చూపు చూస్తే సహించేది లేదు..!

టీజేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్



సిద్దిపేట్ డిపో యందు డిపో మేనేజర్ నియంతల వ్యవహరిస్తూ, బ్రిటిష్ కాలం మాదిరిగా ఆయన ఆర్టీసీ ఉద్యోగులను క్రింద కూర్చోబెట్టి మాట్లాడడం క్షమించరానిది ఇది చాలా అవమానకరం అందువలన అట్టి డిపో మేనేజర్ పై వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని టీజేఎంయు తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఇట్టి విషయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ... వెంటనే అటువంటి అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినప్పటికీని ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం సరియైనది కాదన్నారు. ఒకవేళ కండక్టరు డ్రైవరు మెకానికో చిన్న తప్పు కనిపించిన వెంటనే సస్పెండ్ చేస్తారు.ఒక అధికారి ఇంత పెద్ద తప్పు చేస్తే ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోకపోవడం ఏమిటని హనుమంతు ముదిరాజ్ ప్రశ్నించారు. ఇలా నిర్లక్ష్యం చేయడంతో అధికారులకు ఒక విధంగా కార్మికులకు ఇంకో విధంగా చేసినట్టు స్పష్టం అవుతుందని దీంతో ఆర్టీసీ కార్మికులకు న్యాయం జరగదని తేటతెల్లమవుతుంది అని అన్నారు.అదేవిధంగా అక్టోబర్ నెలలో పరిగి డిపో మేనేజర్ ఆర్టీసీ యూనియన్ ఎన్నికలలో ఒక ఏజెంట్ గా వ్యవహరిస్తూ,కౌంటింగ్ హాల్లో కూర్చోవడం, కార్మికులతో ఓటు వేయమని చెప్పడం పోటీ చేస్తున్న అభ్యర్థిని కూడా లోపలికి అనుమతించక పోవడాన్ని ఎండి కి ఫిర్యాదు చేసినప్పటికీని ఇప్పటివరకు పరిగి డిపో మేనేజర్ పై ఎలాంటి చర్య తీసుకోకపోవడం చూస్తుంటే అధికారులకు పక్షపాతం వహిస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా ఎండి స్పందించి తప్పు అధికారులు చేసిన కార్మికులు చేసిన ఒకే విధంగా చర్యలు ఉండాలని టీజేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ అన్నారు.

పరిగి నియోజకవర్గంలో ఎస్.ఐ.ఆర్. ప్రక్రియపై మేధావుల సంతృప్తి..!





పరిగి పట్టణంలోని ఎన్.కె. బాంకెట్ హాల్‌లో బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు యు.రమేష్ కుమార్ అధ్యక్షతన, బీజేపీ పరిగి పట్టణ అధ్యక్షులు గుండపల్లి బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎస్.ఐ.ఆర్. ప్రాముఖ్యత, దేశంలోని ప్రస్తుత రాజకీయ, సామాజిక పరిణామాలపై మేధావుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై ఎస్.ఐ.ఆర్. ఆవశ్యకత,ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య పరిరక్షణ వంటి అంశాలపై వివరించారు.ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన డాక్టర్లు, ఇంజనీర్లు, న్యాయవాదులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, విద్యావేత్తలు,విద్యార్థి సంఘాల నాయకులు, సామాజిక ప్రముఖులు, తెలంగాణ ఉద్యమకారులు ఎస్.ఐ.ఆర్. ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు.

పరిగి నియోజకవర్గ పరిధిలో ఎస్.ఐ.ఆర్. ప్రక్రియకు సంబంధించి తమ పరిశీలనలో ఎలాంటి లోటుపాట్లు గుర్తించలేదని, ప్రక్రియ సక్రమంగా కొనసాగుతోందని మేధావులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించేందుకు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు ఎస్.ఐ.ఆర్. ఉపయోగకరంగా ఉంటుందని చర్చించారు.ఎస్.ఐ.ఆర్.పై ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నాల కంటే వాస్తవాలను తెలుసుకుని ప్రజలకు సరైన అవగాహన కల్పించడం అవసరమని సమావేశంలో పాల్గొన్న మేధావులు అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన మేధావులు,ప్రముఖులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందిగామ వేదికగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటనలు: పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం!





పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడంతో పాటు రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా పరుగులు తీయించడమే తమ ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పర్యటనలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.
ప్రసంగంలోని ముఖ్యాంశాలు:
ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు: ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్ల అంచనా వ్యయంతో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సమీకృత అంతర్జాతీయ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నాం.
పారదర్శకంగా 'ఇందిరమ్మ' సాయం మధ్యవర్తుల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే నేరుగా ఇందిరమ్మ ఇళ్ల నిధులను జమ చేస్తున్నాం.
రైతన్నకు రూ.500 బోనస్ వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందించి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాం.
మహిళలకు చిలకపచ్చ చీరలు త్వరలోనే రాష్ట్రంలోని మహిళలకు నాణ్యమైన చిలకపచ్చ రంగు చీరలను పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం.
డంపింగ్ యార్డ్ రద్దు ప్రజా ప్రయోజనాలు, స్థానికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజ్ఞప్తి మేరకు సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటును నిలిపివేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.
నియోజకవర్గ అభివృద్ధి కోసం పట్టువదలకుండా పోరాడే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి "అనుమతులు సాధించే పిడుగు" అని ప్రత్యేకంగా అభినందించారు.

చట్టాన్‌పల్లి ఆర్ఓబి ఆలస్యానికి రాష్ట్ర నిధుల కొరతే కారణం!

బీజేపీ రాష్ట్ర నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి
ఎంపీ డీకే అరుణ లేఖలే దీనికి ప్రత్యక్ష ఆధారం





చట్టాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి ఎల్ సి నంబర్ 27) నిర్మాణం ఆలస్యం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను విడుదల చేయకపోవడమే ప్రధాన కారణమని బీజేపీ రాష్ట్ర నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన షాద్‌నగర్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రాజెక్టుపై వాస్తవాలను ప్రజలకు వివరించారు.
2023లో 50:50 భాగస్వామ్యంతో ఈ ఆర్ ఓ బి నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని, అయితే ఎన్నికల అనంతరం స్థానిక ఎమ్మెల్యే డిజైన్ మార్పు కోరడం, రాష్ట్ర వాటా నిధులు రాకపోవడంతో పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖకు, అధికారులకు లేఖలు రాశారని గుర్తుచేశారు. నిధుల సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఈ ఆర్ఓబి ని 100 శాతం రైల్వే నిధులతోనే నిర్మించేలా ప్రతిపాదనలు పంపాలని ఎంపీ కోరినట్లు తెలిపారు. రాజకీయం చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో స్పందించి బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.
ఈ సమావేశంలో బీజేపీ నాయకులు ఈసునాతి శ్రీనివాస్, మోహన్ సింగ్ నాయక్, వీరేందర్ నాయక్, మిద్దె గణేష్, సుధాకర్ అప్ప, కారెడ్ల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా అనిల్ కుమార్ నియామకం



భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా అనిల్ కుమార్ నియమితులయ్యారు.పార్టీ నాయకత్వం బాధ్యతలు అప్పగించింది.చిన్న వయస్సు నుంచే రాజకీయాలపై ఆసక్తితో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, యువతకు సంబంధించిన సమస్యలపై స్పందిస్తూ, పార్టీ కార్యక్రమాల నిర్వహణలో తనవంతు పాత్ర పోషిస్తున్న అనిల్ కుమార్‌కు జిల్లా స్థాయిలో బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో బీజేవైఎం వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు, జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
పార్టీ అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ,యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,యువతను రాజకీయ, సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు బీజేవైఎం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.
తన నియామకానికి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులకు, యువమోర్చా నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మహమూద్‌గూడలో వీధి దీపాల సమస్యపై స్పందించిన జిఎస్ఎల్ బృందం



సికింద్రాబాద్ మహమూద్‌గూడలోని అక్బర్ హోటల్ ప్రాంతంలో వీధి దీపాలు సక్రమంగా పనిచేయకపోవడంతో పాటు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్లు జరుగుతున్నాయని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందాయి.దీనిపై స్పందించిన జిఎస్ఆర్ బృందం సభ్యుడు సద్దాం భాయ్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టారు.స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు.టి. రామేశ్వర్ గౌడ్ గారి ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి జిఎస్ఆర్ బృందం నిరంతరం కృషి చేస్తోందని సద్దాం భాయ్ తెలిపా

రెండో విడతలో కొత్త ఓటర్లకు ఫామ్ 6 పంపిణీ

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ర్యాల రాజేందర్ యాదవ్



సికింద్రాబాద్: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా రెండో విడతలో కొత్త ఓటర్ల నమోదు కోసం మెట్టుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్హులైన కొత్త ఓటర్లకు ఫారం-6 పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పృథ్వీరాజ్, రాజన్, మహిళా నాయకురాలు రూత్ క్లారి, కస్తూరి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

అంబర్ నగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ లీకేజీ సమస్యకు పరిష్కారం

ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా ధ్యేయం బీఆర్ఎస్ నాయకులు మంద జగన్





సికింద్రాబాద్: ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే తన ప్రధాన ధ్యేయమని బీఆర్ఎస్ నాయకులు, మాజీ వార్డు మెంబర్ మంద జగన్ తెలిపారు.
బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని అంబర్ నగర్ బస్తీలో గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ పైప్‌లైన్ లీకేజీ సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
ఈ సమస్యను గుర్తించిన మంద జగన్, బస్తీవాసుల విజ్ఞప్తి మేరకు సికింద్రాబాద్ ఎమ్మెల్యే తిగుళ్ల పద్మారావు గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు.
దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అధికారుల చొరవతో డ్రైనేజీ పైప్‌లైన్ లీకేజీ సమస్య పరిష్కారమైంది. దీంతో ఎన్నో రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంబర్ నగర్ బస్తీవాసులు హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా మంద జగన్‌కు, ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు స్థానిక బస్తీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ నిర్మల ముదిరాజ్, రాజు యాదవ్, కృష్ణ, రవి, పురుషోత్తం, రామ్‌సింగ్, పీటర్, ఫ్రేమ్, సాయి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



అందుకే తెలుగులోకి ధైర్యంగా అడుగుపెట్టా!

మంచి కథల్లో భాగం కావాలన్న ఆలోచన తప్ప... మిగతా విషయాలేవీ నన్ను ప్రభావితం చేయవని చెబుతున్నారు యువ కథానాయిక అనస్వర రాజన్. మలయాళంలో పలు విజయవంతమైన చిత్రాలతో మెరిసిన ఈమె... 'ఛాంపియన్' సినిమాతో తెలుగులో సందడి చేశారు. ఆ తర్వాత ఆమె పలు కీలకమైన సినిమాల్లో అవకాశాల్ని సొంతం చేసుకున్నారు. కొత్త కథానాయకుడు అనీష్‌తో కలిసి ఆమె నటించిన 'ఇట్లు అర్జున' ఈ నెల 13న ప్రేక్షకుల ముందుకొస్తోంది.

సూర్య - ధనుష్ ఓ మల్టీస్టారర్?




ఇద్దరు అగ్రతారలు ఒకే చిత్రంలో తెరపై సందడి చేస్తే థియేటర్ల దగ్గర పండగ వాతావరణమే. అలాంటి మల్టీస్టారర్ చిత్రాల కోసం సినీ ప్రేమికులు ఎంతో ఎదురుచూస్తుంటారు. ఈ నేపథ్యంలోనే కథానాయకులు సూర్య, ధనుష్‌ల కాంబోలో ఓ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుందంటూ తమిళ చిత్రవర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీనిని ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కించనున్నారట.

"మణిరత్నం ఇద్దరు అగ్ర కథానాయకుల కోసం ప్రత్యేకంగా ఒక స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. దీనికోసం ఆయన సూర్య, ధనుష్‌లను సంప్రదించగా.. వారు కూడా సానుకూలంగా స్పందించారు. అన్నీ ఓ కొలిక్కి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్ట్‌ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంద"ని సన్నిహిత వర్గాల సమాచారం. గతంలోనూ సూర్య... మణిరత్నంల కాంబోలో ఓ చిత్రం రానున్నట్లు వార్తలొచ్చాయి. మణిరత్నం ప్రస్తుతం విజయ్ సేతుపతి, సాయిపల్లవి జంటగా రూపొందుతున్న 'ఇంజివెల్లం'కి దర్శకత్వం వహిస్తున్నారు.

సిద్ధుకి జంటగా నయన్!



యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ కొత్త కబురు వినిపించేందుకు సిద్ధమవుతున్నారు. సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లో ఓ కొత్త సినిమాకి శ్రీకారం చుట్టనున్నారు. ఈ చిత్రంతో సుకుమార్ శిష్యుడు బాబీ దర్శకుడిగా పరిచయం కానున్నట్లు తెలిసింది. ఇప్పుడీ సినిమా కోసం కథానాయికగా నయన్ సారిక పరిశీలనలో ఉందని సమాచారం. 'క', 'ఆయ్' లాంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించారు నయన్. ఇప్పుడామె సిద్ధుకి జోడీగా కనిపించనుండటం దాదాపు ఖాయమైనట్లేనని.. ఈ నెల రెండో వారంలోనే ఈ చిత్రం లాంఛనంగా మొదలు కానుందని తెలుస్తోంది. ఇక సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ వెబ్‌సిరీస్ చేస్తుండగా.. అది వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే స్వరూప్ ఆర్ఎస్‌జే దర్శకత్వంలోనూ ఓ సినిమా చేస్తున్నట్లు గతంలో



కమల్ హాసన్ కొత్త చిత్రం.. టైటిల్ ఇదే!

అగ్రనటుడు కమల్‌హాసన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న కొత్త చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఎస్.యు.అరుణ్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి 'సాండియార్' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. కమల్‌హాసన్, ఆర్. మహేంద్రన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కథలు రాస్తున్నా.. రెండు మూడేళ్లలో డైరెక్టర్‌గా: రణ్‌బీర్ కపూర్



నితేశ్ తివారీ 'రామాయణ' తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్ . నటుడిగా మరో పదేళ్లే కొనసాగుతానని, ఆ తర్వాత దర్శకత్వంపై పూర్తిస్థాయిలో దృష్టి పెడతానని తాజాగా ఆయన తెలిపారు. ఇప్పటికే ఓ కథ రాయడం ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రణ్‌బీర్.. పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

"రెండు మూడేళ్లలో డైరెక్టర్‌గా తొలి అడుగు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా. దర్శకుడిగా ఓ కథను తెరపై ఆవిష్కరించడం ఎంతో గొప్ప అనుభూతినిస్తుంది. నా తొలి చిత్రం ఏ జానర్‌లో ఉంటుందో ఇప్పుడే చెప్పలేను. 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్', 'ఇట్స్ ఏ వండర్‌ఫుల్ లైఫ్', రాజ్‌కుమార్ హిరాణీ సినిమాల తరహాలో అందరికీ నచ్చే కుటుంబ కథాచిత్రాన్ని రూపొందించాలని ఉంది" "నేను సంవత్సరంలో 100-125 రోజులు మాత్రమే పని చేస్తాను. కథలు రాయడానికి చాలా సమయం ఉంటుంది. నటుడిగా మరో పదేళ్లే కొనసాగుతానేమో. దర్శకత్వం వైపు మళ్లాలని ఉంది. నన్ను నేను హీరోగా పెట్టుకుని సినిమా తీయాలనే ఆలోచన లేదు. 'బ్రహ్మాస్త్ర 2', 'యానిమల్ 2', 'రామాయణ: పార్ట్ 2' పూర్తి చేసి రెండుమూడేళ్లలో నా తొలి చిత్రాన్ని సెట్స్‌పైకి తీసుకెళ్లాలని అనుకుంటున్నా" అని ఆయన వెల్లడించారు. దర్శకత్వంపై ఆసక్తిని రణ్‌బీర్ గతేడాది తన పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ఇన్‌స్టాగ్రామ్ లైవ్‌లోనూ వెల్లడించారు. సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం రణ్‌బీర్.. సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న 'లవ్ అండ్ వార్'లో అలియాభట్, విక్కీ కౌశల్‌తో కలిసి నటిస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

దీపావళి.. పెద్దయ్యాక ఆలోచనా విధానం మారుతుంది: అడివి శేష్



వయసు పెరుగుతున్న కొద్దీ పండగలను చూసే విధానం మారుతుందంటున్నారు నటుడు అడివి శేష్ . చిన్నతనంలో దీపావళి అంటే సందడి, టపాసులు, కొత్త బట్టలు, పిండి వంటకాలతో వేడుకగా ఉండేదని.. ఇప్పుడు మాత్రం కుటుంబ సభ్యులందరితో కలిసి సమయం గడపడంలోనే అసలైన ఆనందాన్ని వెతుక్కుంటున్నానని చెప్పారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. దీపావళి వేడుకలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.

"చిన్నతనంలో దీపావళి అంటే చుట్టూ జరిగే సందడి, వెలుగులు, వేడుకలే గుర్తొచ్చేవి. వయసు పెరిగే కొద్దీ పండగలోని అసలైన ఆనందం మన చుట్టూ ఉన్న మనుషుల్లోనే ఉందని అర్థమైంది. మనకిష్టమైన వాళ్లంతా ఇంట్లో, సంతోషంగా, ఆరోగ్యంగా ఉండటమే అసలైన విలాసం. జీవితంలో ఎన్నో పనులతో బిజీ అయిపోతాం. ఒక్కో ప్రాంతానికి వెళ్లిపోతుంటాం. అలాంటప్పుడు కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరిన క్షణాలు ఎంతో విలువైనవిగా అనిపిస్తాయి. చిన్నప్పుడు పండగ ఎందుకు సెలెబ్రేట్ చేసుకుంటున్నామనే విషయం గురించి పెద్దగా ఆలోచించేవాళ్లం కాదు. చుట్టూ ఉండే సందడిని ఆస్వాదించేవాళ్లం. కానీ, పెద్దయ్యాక ఆలోచనా విధానం మారుతుంది" అని ఆయన పేర్కొన్నారు.

"టపాసుల శబ్దాల వల్ల మూగజీవాలు తీవ్ర ఇబ్బందికి గురవుతాయి. భయపడతాయి. అందుకే నేను టపాసులు కాల్చడం కంటే దీపాలు వెలిగిస్తూ పండగ చేసుకోవడానికి ఇష్టపడతా. వేడుకల్లో ఉత్సాహం తగ్గదు. సెలెబ్రేట్ చేసుకునే విధానం మారుతుందంతే" అని ఆయన తెలిపారు. ఇక సినిమాల విషయానికొస్తే.. అడివి శేష్ ఇటీవల 'డెకాయిట్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. తదుపరి చిత్రం వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకత్వంలో వస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ 'గూఢచారి 2' లో కనిపించనున్నారు.



'మహాకాళి' గీతాలాపన

'హను-మాన్' సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ వర్మ. ఇప్పుడాయన సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న కొత్త చిత్రం 'మహాకాళి'. టైటిల్ పాత్రను శ్రియా రెడ్డి పోషించగా.. భూమి శెట్టి, అక్షయ్ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటించారు. పూజ అపర్ణ కొల్లూరు తెరకెక్కించారు. రివాజ్ రమేశ్ దుగ్గల్ నిర్మాత. ప్రశాంత్ వర్మ షో రన్నర్‌గా వ్యవహరించారు. ఈ సినిమా వచ్చే సంక్రాంతి సందర్భంగా జనవరి 8న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ప్రచార పర్వంలో భాగంగా "అయిగిరి నందిని" గీతాన్ని విడుదల చేశారు. ఈ పాటలో మహాకాళి అమ్మవారిగా శ్రియా రెడ్డి ఓ పసిబిడ్డకి పాలిస్తూనే.. ఉగ్రరూపంలో కనిపించిన తీరు ఆకట్టుకుంది.

'రామాయణ' అంటే వీఎఫ్ఎక్స్ మాత్రమే కాదు..: సల్మాన్ ఖాన్



రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన భారీ బడ్జెట్ చిత్రం 'రామాయణ'పై బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా బడ్జెట్, వీఎఫ్ఎక్స్ గురించి కాకుండా రామాయణంలోని పాత్రలు, వాటి గొప్పతనం గురించి చర్చ జరగాలని అభిప్రాయపడ్డారు.

దర్శకుడు నితేశ్ తివారీ తెరకెక్కించిన 'రామాయణ' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా రూపొందించేందుకు సుమారు రూ.4 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో సినిమా కథ కంటే బడ్జెట్, విజువల్ ఎఫెక్ట్స్‌పైనే ఎక్కువగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే తన తాజా చిత్రం 'మాతృభూమి' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొన్న సల్మాన్ ఖాన్.. 'రామాయణ' సినిమా గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.

"రామాయణ' గురించి చర్చ జరగాలంటే అది రామాయణం కథ గురించి మాత్రమే అయి ఉండాలి. సినిమాలో ఉపయోగించిన వీఎఫ్ఎక్స్, నిర్మాణ వ్యయం గురించి కాదు..! రూ.4 వేల కోట్ల బడ్జెట్ అంటూ పదేపదే మాట్లాడటం సరైన పద్ధతి కాదని నేను భావిస్తున్నాను. సినిమా గురించి మాట్లాడేటప్పుడు రాముడు, రావణుడు, సీతాదేవి గురించి మాట్లాడాలి. మన పురాణ గ్రంథాల్లో ఉన్న విషయాలు, ఆ పాత్రల గొప్పతనం గురించి చర్చించాలి. రాముడి వ్యక్తిత్వం, ఆయనలోని సుగుణాలను ప్రజలకు తెలియజేయాలి. శ్రీరాముడు ఎంతో గొప్పవాడు. ఉత్తమ భర్త, కుమారుడు, సోదరుడు. గొప్ప యోధుడు. నేను నటించిన 'మాతృభూమి' సినిమాలోని నా పాత్రలోనూ ఇలాంటి లక్షణాలే కనిపిస్తాయి' అని సల్మాన్ ఖాన్ వివరించారు.

సంక్రాంతికి సందడి



భాషతో సంబంధం లేకుండా కొత్తదనం నిండిన కథల్ని ఎంచుకుంటూ ప్రేక్షకుల్ని అలరించే ప్రయత్నం చేస్తున్నారు కథానాయిక మాళవిక మోహనన్. ఇటీవలే 'సర్దార్ 2' చిత్రంలో నటించారు. ప్రస్తుతం విలక్షణ నటుడు విజయ్ సేతుపతితో కలిసి 'పాకెట్ నోవెల్'తో తెరపై సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు మాళవిక. ఇటీవలే ఈ సినిమాని డిసెంబరులో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలొచ్చాయి. తాజాగా ఈ చిత్ర విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది చిత్రబృందం. ఈ నేపథ్యంలోనే "పేజీలు తిరుగుతున్నాయి.. తేదీ ఖరారైంది. 'పాకెట్ నోవెల్' ఈ సంక్రాంతికి రాబోతోంది!' అనే క్యాప్షన్‌తో ఒక కొత్త పోస్టర్‌ని సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది. ఈ పోస్టర్‌లో విజయ్ సేతుపతి, మాళవిక, రాజ్ బి.శెట్టి తదితరులు.. వాళ్ల మధ్యలో ఒక డబ్బుల బ్యాగ్ కనిపించిన తీరు సినీప్రియుల్ని ఆకట్టుకుంది. త్యాగరాజన్ కుమార రాజా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాని టైలర్ డర్డెన్, కినో ఫిస్ట్ నిర్మాణ సంస్థలు నిర్మిస్తున్నాయి. ఇందులో రాజ్ బి.శెట్టి ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో విడుదల కానున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.

కార్యకర్తలే నా బలం -- జీలుగుమిల్లి మండల చారిత్రాత్మక విజయం జగనన్న పాలనకు ప్రజల పట్టాభిషేకం:

వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కొల్లూరి రాంబాబు

జీలుగుమిల్లి / దర్భగూడెం:

జీలుగుమిల్లి మండల పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సాధించిన క్లీన్ స్వీప్ విజయంపై పార్టీ సీనియర్ నాయకుడు కొల్లూరి రాంబాబు ఒక అధికారిక ప్రకటన ప్రెస్ నోట్ విడుదల చేశారు. మండలంలోని ఒక జెడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకోవడంతో పాటు మొత్తం 9 ఎంపీటీసీ స్థానాలకు గానూ ఏడుగురు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా దర్భగూడెం ఎంపీటీసీ స్థానంలో సున్నం ఉషారాణిని 640 ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించి, ఈ ప్రాంతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని కంచుకోటని మరోసారి నిరూపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కార్యకర్తలకు, మహిళలకు, కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు:

కొల్లూరి రాంబాబు తన ప్రెస్ నోట్‌లో క్షేత్రస్థాయి క్యాడర్‌ను కొనియాడుతూ

భావోద్వేగపూరితమైన వ్యాఖ్యలు చేశారు. “ఈ ఎన్నికల సమరంలో రాత్రింబవళ్లు అనక, ప్రతిపక్షాల వ్యూహాలను తిప్పికొడుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను గుండెల్లో మోసిన నా కార్యకర్త సోదరులకు, నన్ను సొంత బిడ్డలా ఆదరించి ఓటు వేసిన మహిళలకు, నా వెనుక నిలిచిన నా కుటుంబ సభ్యులకు, పార్టీ అభిమానులకు మరియు దర్భగూడెం గ్రామ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు మరియు అభినందనలు” అని పేర్కొన్నారు. కార్యకర్తల క్రమశిక్షణ, నిరంతర శ్రమే ఈ విజయానికి అసలైన బలాన్ని ఇచ్చాయని ఆయన స్పష్టం చేశారు.





నేతల సమన్వయం -- పోలవరం కేడర్‌కు శుభాకాంక్షలు:

ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు మరియు సతీమణి వైఎస్సార్‌సీపీ నాయకురాలు తెల్లం రాజ్యలక్ష్మి దిశా నిర్దేశాన్ని కొల్లూరి రాంబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు స్వయంగా ప్రచార బరిలోకి దిగి క్యాడర్‌లో నింపిన ఉత్సాహం, తెల్లం రాజ్యలక్ష్మి గారి సమన్వయం వల్లే నియోజకవర్గ పరిధిలో వైఎస్సార్‌సీపీ ఈ స్థాయి ప్రభంజనాన్ని సృష్టించిందన్నారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని సాకారం చేసిన పోలవరం నియోజకవర్గ కేడర్ మొత్తానికి రాంబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నేతల వ్యూహాలు, కేడర్ కష్టం ఒక తాటిపైకి రావడం వల్లే ఈ అద్భుత ఫలితం సాధ్యమైందని చెప్పారు.

రేపటి ఎన్నికల్లోనూ ఇదే స్ఫూర్తి -- 24 గంటలూ ప్రజా సేవలోనే:

ముఖ్యమంత్రి జగనన్న అందించిన గడప గడపకూ సంక్షేమ పాలన, నవరత్నాల పథకాలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్షగా నిలిచాయని కొల్లూరి రాంబాబు అన్నారు. ఇదే విజయ పరంపరను మున్ముందు కూడా కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రేపు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా నియోజకవర్గ కేడర్ మరియు ప్రజలు ఇదే స్ఫూర్తితో నిలిచి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మద్దతును అందిస్తారని తాను బలంగా ఆశిస్తున్నట్లు రాంబాబు పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం జెడ్పీటీసీ, ఏడుగురు ఎంపీటీసీ అభ్యర్థుల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో అంతర్గత రహదారులు, తాగునీటి సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తామని, వైఎస్సార్‌సీపీ నాయకత్వం ప్రజలకు ఎల్లప్పుడూ 24 గంటలూ అందుబాటులో ఉంటూ సేవ చేస్తుందని ఆయన ప్రెస్ నోట్ ద్వారా భరోసా ఇచ్చారు.

ఏఐటీయూసీ 43వ జాతీయ మహాసభను జయప్రదం చేయాలి



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని సిపిఐ కార్యాలయంలో శనివారం ఏఐటీయూసీ కౌన్సిల్ సమావేశాన్ని సంగం మండల అధ్యక్షులు రామావత్ జవహర్ లాల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 22 నుండి 26 వరకు బెంగుళూరులో జరిగే ఏఐటియుసి 43వ జాతీయ మహాసభకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.భారతదేశంలో 107 సంవత్సరాలు కార్మిక హక్కుల కోసం సుదీర్ఘ పోరాటంచేసిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు.అనేక రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో అగ్ర భాగాన నిలబడి కార్మికుల,కర్షకులకు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న వ్యతిరేక చట్టాలను తిప్పి కొట్టడం కోసం ఎన్నో పోరాటాలు చేసి కార్మికులను ఒకే జెండా కిందికి నడిపినటువంటి శ్రమజీవుల జెండా ఏఐటీయూసీ అని గుర్తు చేశారు.కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం 4 కోడ్లుగా కుదించి కార్మికుల హక్కులను తుంగలో తొక్కుతున్నారని మండిపడ్డారు.అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న ఆశ,అంగన్వాడి,మధ్యాహ్న భోజన,స్కూల్ స్కావెంజర్స్, గా పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం ఇవ్వాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు.భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాదిమంది కార్మికులకు సంవత్సరాల తరబడి చనిపోయిన వారి కుటుంబాలకు వచ్చే సంక్షేమ ఫలాలు అందడంలో జాప్యం జరుగుతుందన్నారు.

జాతీయ మహాసభలలో కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి కార్మికులకు న్యాయపరమైన విధంగా కార్మిక చట్టాలు ఉండాలని చర్చించి ప్రభుత్వం మేలు చేకూర్చాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి భుష్పాక లింగమయ్య,కొమ్ము జగతయ్య ,పరమేష్ ,వి.రాములు తదిరులు పాల్గొన్నారు.

హరీష్ రావు కాదు.. ఆయన అబద్ధాల రావు

ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్

హైదరాబాద్ నవంబర్ 7

హరీష్ రావు కాదు.. ఆయన అబద్ధాల రావు.. మేం ఎప్పటి నుంచో చెప్తున్నాం. అని

ఆయన అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా తయారై రోడ్లు పట్టుకుని తిరుగుతున్నాడు

బోర్లలో నీళ్లు లేక ఎండిపోయిన పంటలను వెతుక్కొని అక్కడికి వెళ్లి ప్రభుత్వంపై శాపనార్థాలు పెడుతున్నాడు..

రాష్ట్రంలో కరెంటు కోతల వల్ల ఇప్పటి వరకు ఒక్క ఎకరం కూడా ఎండిపోలేదు. అని వివరించారు

మధ్యలో కొంత ఇబ్బంది వస్తే వెంటనే సమస్యను పరిష్కరించాం. అని విద్యుత్ కొరతల వల్ల కాదు.. బోర్లలో నీళ్లు లేకపోవడం వల్లనే పంటలు ఎండిపోయాయని రైతులే ఒప్పుకుంటున్నారు.అయినా హరీష్ రావు అనే అబద్ధాల రావు పచ్చి అబద్ధాలను పదే పదే చెబుతూ రైతులను మోసం చేయాలని చూస్తున్నాడు..మేడిగడ్డ దగ్గర నీళ్లు ఎత్తకుండా ఆంధ్రాకు నీళ్లు వదిలేస్తున్నారని హరీష్ రావు నీచ ప్రచారం చేస్తున్నాడు అని పేర్కొన్నారు ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు లేక రైతులు అల్లాడుతుంటే వాళ్ల కన్నీళ్లపై హరీష్ రావు లాంటి వాళ్లు రాజకీయం చేస్తున్నారు.అనావృష్టి రేవంత్ రెడ్డి సృష్టి అంటూ హరీష్ రావు దిమాక్ లేని మాటలు మాట్లాడుతున్నాడు.కరోనా సృష్టికర్త కేసీఆర్.. ఎబోలా సృష్టికర్త హరీష్ రావు.. కలరా సృష్టికర్త కేటీఆర్ అని మేం అనలేమా..?కేసీఆర్ హయాంలోనే కరోనా వచ్చిందిదానికి కారణం రాష్ట్రంలో కేసీఆర్, కేంద్రంలో బీజేపీ అని మేం అన్నామా..? మేం ఆనాడు రాజకీయం చేయలేదు..?కానీ బాధ్యతాయుతమైన వ్యక్తులుగా ఈ మాటలు మేం మాట్లాడం. అని ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం ఉన్న విషయం రైతులందరికీ తెలుసు.ఏప్రిల్ నెల నుంచి రైతులను అప్రమత్తం చేస్తున్నాం.. వ్యవసాయ అధికారులతో రైతుల్లో అవగాహన కల్పిస్తున్నాం. అని తెలిపారుపరిస్థితిని అర్థం చేసుకుని రైతులు సహకరిస్తున్నారుకానీ కళ్లు లేని కబోదిలా హరీష్ రావు మాట్లాడుతున్నాడన్నారు నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ రావుకు ఏ మాత్రం మనస్సాక్షి ఉన్నా నిజం మాట్లాడాలికాళేశ్వరం దగ్గర నుంచి కిందకు పోతున్న నీళ్లను దేవాదుల, ఆ తర్వాత సీతారామ సాగర్ దగ్గర ఎత్తిపోయడం లేదా..?హరీష్ రావు కళ్లకు ఎందుకు ఈ నీళ్లు కనిపించడం లేదు..?దేవాదుల దగ్గర 16 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారని హరీష్ రావు ఎత్తిపొడుపుల మాటలు మాట్లాడుతున్నాడు.దేవాదులలో మొత్తం 10 పంపింగ్ యూనిట్లు ఉన్నాయి. ప్రతి రోజు 10 పంపులు నిరంతరాయంగా పనిచేస్తే 0.23 టీఎంసీల నీళ్లను ఎత్తిపోయవచ్చు. అను వివరించారుఒక టీఎంసీ నీళ్లను ఎత్తిపోయడానికి నాలుగున్నర రోజులు పడుతుంది.హరీష్ రావు మాత్రం బుర్ర లేకుండా మాట్లాడుతున్నాడు.గత ప్రభుత్వ హయాంలో 2014--15 నుంచి 2022--23 వరకు తొమ్మిదేళ్లలో దేవాదుల నుంచి మొత్తం 86.127 టీఎంసీలు ఎత్తారు. అని



తెలిపారుఏడాదికి సగటు 9.57 టీఎంసీలు మాత్రమే.మా ప్రభుత్వం ఈ మూడేళ్లలో 68 టీఎంసీల నీళ్లు ఎత్తిపోసింది.2024--25లో 18.067 టీఎంసీలు, 2025--26లో 18.20 టీఎంసీలు ఎత్తాం.అంటే సగటు 18.13 టీఎంసీలు. గత ప్రభుత్వ సగటుతో పోలిస్తే 89 శాతం అధికం. అన్నారుఈ ఏడాదిలో మొదటి ఐదు నెలల్లోనే 16.71 టీఎంసీలు ఎత్తాం. అని సీతారామ సాగర్ ద్వారా 8.10 టీఎంసీలు ఎత్తాం.అంటే కాళేశ్వరం దిగువన ఇప్పటి వరకు మొత్తం 24.81 టీఎంసీలను ఎత్తిపోశాం.ఈ నీటితో వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో లక్షలాది ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించాం. అని ఇప్పుడు దుమ్ముగూడెం దగ్గర కూడా ఇసుక బస్తాలేసి నీటిని నిలిపి.. తాగునీటి అవసరాలకు మళ్లిస్తున్నాం.కావాలంటే బీఆర్ఎస్ నాయకులు వెళ్లి చూడాలి.గత ప్రభుత్వంతో పోలిస్తే మేం అధికారంలోకి వచ్చిన తర్వాత దిగువ గోదావరి నీటిని సమర్థంగా వినియోగించుకుంటున్నాం. అని పేర్కొన్నారుదేవాదుల ద్వారా నీటి లిఫ్టింగ్ దాదాపు రెట్టింపైంది.రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను వ్యవసాయానికి సరఫరా చేస్తున్నాం.మేడిగడ్డ దగ్గర కటక వత్తితే నీళ్లు ఎలా వస్తాయి..? కాళేశ్వరం బ్యారేజీల్లో మేడిగడ్డ కుంగిపోయింది.. సుందిళ్ల, అన్నారంలో సీపేజీ ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఎల్లంపల్లినే ఇప్పుడు రైతులకు వరప్రదాయినిగా మారిందనీ తెలిపారుకేసీఆర్ ఆనాడే తుమ్మిడిహట్టి దగ్గర బ్యారేజ్ నిర్మించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదుమా ప్రభుత్వం తుమ్మిడిహట్టి కోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు మొదలుపెట్టిందనీ కృష్ణా జలాల్లో నీటి వాటాల పేరుతో కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణకు తీరని అన్యాయం చేసిందితెలంగాణకు కృష్ణా జలాల్లో మరణశాసనం రాసింది కేసీఆర్, హరీష్ రావు మాత్రమే.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీల కృష్ణా జలాల్లో విభజన తర్వాత తాత్కాలిక ఏర్పాటు పేరుతో తెలంగాణకు ద్రోహం చేసిందనీ ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అంగీకరించారు.మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు తెలంగాణకు 558 టీఎంసీల న్యాయమైన వాటా కేటాయించాలని పోరాడుతున్నారన్నారు కరువును రాజకీయాల కోసం వాడుకోవడం హరీష్ రావుకు మంచిది కాదు.క్రాప్ హాలిడే ఉందని ఎప్పుడూ మా ప్రభుత్వం చెప్పలేదు అని తెలిపారునీటి లభ్యత ఆధారంగా పంటలు వేసుకోవాలని మాత్రమే సూచించారు.సన్నవడ్లపై బీఆర్ఎస్ పార్టీ రాజకీయం చేసింది.. కానీ ఇప్పుడు సన్నవడ్లకు ఏ స్థాయిలో ధర వచ్చిందో అందరికీ తెలుసు..హాలిడే తీసుకుని ఫామ్ హౌస్‌లో కూర్చున్నది కేసీఆర్ అని అన్నారు

గవర్నర్ కోటాలో పద్మశాలీలకు ఎమ్మెల్సీ నామినేటెడ్ పదవి కల్పించాలని పీసీసీ అధ్యక్షుడికి వినతి



హైదరాబాద్: ఈరోజు సాయంత్రం 5 గంటలకు బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపకుడు దాస్ సురేష్ ఆధ్వర్యంలో పద్మశాలి సామాజిక వర్గానికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ నామినేటెడ్ పదవి కల్పించాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా పద్మశాలి సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవిని కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి సీఈఓ పోచాల సరస్వతి, ముఖ్య నాయకులు దొంత ఆనంద్, బొమ్మ నరేందర్, చేనేత వస్త్ర పనివార సంక్షేమ సంఘం అధ్యక్షుడు మంద వెంకటస్వామి, బల్నే లలిత, పద్మశాలి వస్త్ర వ్యాపార సంక్షేమ సంఘం అధ్యక్షుడు మంద ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి ఆమంచ రంగయ్య, చిదిరల శ్రీనివాస్, ఆమంచ రమణ, బిజ్జ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు మేళలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే



కొడంగల్ నియోజకవర్గంలో నిర్వహించిన రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించి రైతులు,శాస్త్రవేత్తలతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు,సహచర ఎమ్మెల్యేలతో కలిసి పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్)డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



కాళీయుగ దైవం శ్రీ తిరుమల తిరుపతిలోని వెంకటేశ్వరా స్వామి వారిని దర్శించుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.శ్రీవారికి ప్రత్యేక పూజ కార్యక్రమలు నిర్వహించి పరిగి నియోజకవర్గ ప్రజలను క్షేమంగా చూడాలని శ్రీవారిని కోరారు.

ఘనంగా గోక నవీన్ జన్మదిన వేడుకలు

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు మర్యాదపూర్వక భేటీ రాంనగర్‌లో సీనియర్ టీఆర్ఎస్ నాయకుడికి కార్యకర్తల శుభాకాంక్షలు



ముషీరాబాద్ నియోజకవర్గం రాంనగర్‌కు చెందిన సీనియర్ టీఆర్ఎస్ నాయకులు శ్రీ గోక నవీన్ జన్మదిన వేడుకలను కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.

జన్మదినం సందర్భంగా గోక నవీన్ ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ ముఠా గోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయగా, ఆయన గోక నవీన్‌కు శుభాకాంక్షలు అందించి అభినందించారు.

రాంనగర్ ప్రాంతంలో సీనియర్ నాయకుడిగా గోక నవీన్‌కు ఉన్న పరిచయాలు, కార్యకర్తలతో సన్నిహిత సంబంధాల నేపథ్యంలో జన్మదిన వేడుకలు ఆత్మీయ వాతావరణంలో సాగాయి. కార్యకర్తలు, అభిమానుల అభినందనల మధ్య జన్మదిన వేడుకలు సందడిగా నిర్వహించడంతో కార్యక్రమంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..

11
ఆదివారం నవంబర్ 08, 2026
www.trinetnews.com

గడ్డం పెంచుకుంటే రేవంత్ రెడ్డి కాలేరు.. బుద్ధి రావడానికి ఎన్నేళ్లు పడుతుందో: సీఎం రేవంత్ రెడ్డి

పాలమూరు అభివృద్ధికి పదేళ్లలో కేసీఆర్ చేసిందేమీ లేదు.. మేడిగడ్డ కూలడానికి మీ కాసుల కక్కుర్తే కారణం -- కొడంగల్‌ను దేశానికే అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దుతాం



కొడంగల్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

గడ్డం పెంచుకున్నంత మాత్రాన రేవంత్ రెడ్డి కాలేరని, పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నంత మాత్రాన నక్క పులి కాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తనను చూసి ఒకరు గడ్డం పెంచుకున్నారని, ఆయనకు గడ్డం రావడానికి 50 ఏళ్లు పట్టిందని, బుద్ధి రావడానికి ఎన్నేళ్లు పడుతుందో అంటూ పరోక్షంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. వేషాలు, భాషలు మార్చినా బుద్ధి మారనంత వరకు తెలంగాణ ప్రజలు నమ్మరని అన్నారు.

ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. పాలమూరు జిల్లా అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, కాళేశ్వరం నిర్మాణం, కొడంగల్ అభివృద్ధి, ఎల్‌నినో ప్రభావంతో రానున్న కరువు పరిస్థితులపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

పదేళ్లలో పాలమూరుకు ఒరిగిందేమీ లేదు

బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేశారని గుర్తుచేసిన సీఎం.. పాలమూరుకు ఎన్నో అవకాశాలు వచ్చినప్పటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. తెలంగాణ వస్తే పాలమూరు అభివృద్ధి చెందుతుందని ఆశించి 2009లో విఠల్‌రావును కాదని కేసీఆర్‌ను ప్రజలు పార్లమెంటుకు పంపించారని పేర్కొన్నారు.

కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్‌తో పాటు మక్తల్--కొడంగల్--నారాయణపేట ఎత్తిపోతల పథకాలు పూర్తవుతాయని ప్రజలు ఆశించారని చెప్పారు. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఉంటే ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేవని, పాలమూరు ప్రజల సాగునీటి కల నెరవేరేదని వ్యాఖ్యానించారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ పాలమూరు జిల్లాలో ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదని విమర్శించారు.

కాళేశ్వరం అవినీతిపై నిలదీత

కేంద్రం జాతీయ ప్రాజెక్టు ఇస్తామని చెప్పినా పట్టించుకోకుండా ప్రాణహిత ప్రాజెక్టును పక్కనపెట్టి కాళేశ్వరం నిర్మించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పేరు మార్చి, ఊరు మార్చి, అంచనాలు మార్చారని విమర్శించారు. కాళేశ్వరం నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కూలిపోయింది కూడా వారి పాలనలోనేనని అన్నారు.

కాళేశ్వరం అవకతవకలపై తమ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశిస్తే.. ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీ ముందు మోకరిల్లి విచారణను జాప్యం చేయాలని కోరింది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఆనాడు హరీశ్‌రావు తనను కాళేశ్వరరావుగా పొగిడించుకున్నారని, ఇప్పుడు మేడిగడ్డ పేరు ప్రస్తావిస్తే ఎందుకు భయపడుతున్నారని నిలదీశారు. కన్నెపల్లి పంప్‌హౌస్‌ల నుంచి నీళ్లు ఎత్తాలని మాట్లాడుతున్నారని, మూడు పంపులు ఏకకాలంలో పనిచేస్తేనే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుతుందని పేర్కొన్నారు. మేడిగడ్డ కూలిపోవడానికి కాసుల కక్కుర్తే కారణమని ఆరోపించారు. ప్రస్తుత కరువు పరిస్థితుల్లో కాళేశ్వరం నుంచి చుక్క నీరు కూడా అందించలేని దుస్థితి నెలకొందన్నారు.

కాళేశ్వరంపై రెండు రోజుల చర్చకు అనుమతివ్వాలి

కాళేశ్వరం, గోదావరి జలాలు, ఎల్‌నినో ప్రభావంపై శాసనసభలో రెండు రోజుల పాటు చర్చించేందుకు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను ముఖ్యమంత్రి కోరారు. కేసీఆర్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులంతా సభకు రావాలని, చర్చలో వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు.

దేవాదుల ప్రాజెక్టు ద్వారా సమ్మక్క సారలమ్మ ప్రాంతం నుంచి గోదావరి జలాలను తరలించి సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లా రైతులకు నీరందిస్తున్నామని వివరించారు. తుపాకులగూడెం వద్ద దేవాదుల ప్రాజెక్టుతో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు.

కొడంగల్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు

పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ కొడంగల్‌కు ఏం చేశారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కృష్ణా రైల్వే లైన్‌ను అడ్డుకున్నారని, సిమెంట్ ఫ్యాక్టరీలు రాకుండా చేశారని ఆరోపించారు. ఈ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు, విద్యా అవకాశాలు కల్పించలేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మక్తల్--నారాయణపేట ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేసిందని తెలిపారు. గతంలో భూసేకరణ పరిహారం ఎకరానికి రూ.2 లక్షలు కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం రైతులకు ఎకరానికి రూ.20 లక్షలు చెల్లించిందని చెప్పారు.

కొడంగల్‌ను దేశంలోనే అభివృద్ధికి ఆదర్శంగా నిలిపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్ విమానాశ్రయం నుంచి కవచర్ల ఇండస్ట్రియల్ పార్క్ వరకు పారిశ్రామిక అభివృద్ధి విస్తరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా, రేర్ ఎడ్యుకేషన్ హబ్, రేర్ ఇండస్ట్రియల్ పార్క్‌లను అభివృద్ధి చేస్తామని తెలిపారు. తాండూరు పప్పును ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయిలో ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని, మరో రూ.10 వేల కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించబోతున్నామని ప్రకటించారు. రాజకీయాలకు అతీతంగా మూడేళ్లలో కొడంగల్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఎల్‌నినో కరువుపై రైతులకు హెచ్చరిక

రానున్న ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ముఖ్యమంత్రి రైతులను అప్రమత్తం చేశారు. రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. ప్రభుత్వం రైతుల మేలు కోరుతోందని, వారికి అండగా నిలిచేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. బావ, బామ్మర్దులు చెప్పే మాటలు విని నష్టపోవద్దని, జాగ్రత్తగా ఆలోచించి పంటలు వేసుకోవాలని హితవు పలికారు. సంక్రాంతి తర్వాత ప్రజాబలం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి వచ్చి ప్రజలను కలుస్తానని వెల్లడించారు. ఎల్‌నినో కరువును అందరూ కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. చివరిగా కొడంగల్ ప్రజలతో తనకున్న అనుబంధాన్ని ప్రస్తావిస్తూ.. తనకు ప్రజల అభిమానం కంటే గొప్ప బలం మరొకటి లేదన్నారు. అందరికీ రేపు దీపావళి అయితే కొడంగల్ ప్రజలకు ఇవాళే దీపావళి వచ్చిందని వ్యాఖ్యానించారు. రాజకీయాలకు అతీతంగా కొడంగల్‌ను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

విలువలు, సేవాభావమే సమర్థ నాయకత్వానికి పునాది

లెజిస్లేటివ్ విభాగంలో అనుభవాల పంచుకోలుకు ప్రత్యేక కార్యక్రమం



న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

నాయకత్వం అధికార హోదాలకు పరిమితం కాదని, వ్యక్తిగత ప్రవర్తన, విలువలు, చర్యల ద్వారా ఇతరులను సానుకూలంగా ప్రభావితం చేయడంలో ప్రతిఫలిస్తుందని కేంద్ర న్యాయశాఖ పరిధిలోని లెజిస్లేటివ్ విభాగం అదనపు కార్యదర్శి అకాలి వి. కొంఘయ్ పేర్కొన్నారు. నాయకత్వానికి సేవాభావమే పునాది అని స్పష్టం చేశారు.

ఉన్నతాధికారుల అనుభవాలు, వృత్తిపరమైన పరిజ్ఞానాన్ని సిబ్బందితో పంచుకునేందుకు లెజిస్లేటివ్ విభాగం ప్రారంభించిన ముఖాముఖి కార్యక్రమాల శ్రేణిలో తొలి సమావేశం నవంబర్ 5న జరిగింది. న్యూఢిల్లీలోని కర్తవ్య భవన్--2లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అదనపు కార్యదర్శి డాక్టర్ మనోజ్ కుమార్ అధ్యక్షత వహించారు. 'నాయకత్వంలో విలువలు, వ్యక్తిగత సమర్థతను మెరుగుపరచుకోవడం' అనే అంశంపై కొంఘయ్ ప్రసంగించారు.

వ్యక్తిగత పరివర్తనతోనే నాయకత్వం ప్రారంభమవుతుందని ఆమె వివరించారు. దూరదృష్టి, స్పష్టమైన లక్ష్యం, సమర్థవంతమైన సంభాషణ, జవాబుదారీతనం, సమష్టి కృషితోపాటు ఇతరుల ఎదుగుదలకు తోడ్పడటం అవసరమన్నారు. లక్ష్యబద్ధ నాయకత్వానికి స్థిరత్వం, సంస్థాగత సంస్కృతి, తోడ్పాటు, సమాజం, జిజ్ఞాస అనే ఐదు సూత్రాలను సూచించారు.

నిజాయితీ, వినయం, కరుణ, బాధ్యత వంటి విలువలను ఆచరిస్తూ సంస్థలో సానుకూల వాతావరణాన్ని పెంపొందించాలని చెప్పారు. వ్యక్తిగత ప్రతిభ, నైపుణ్యాలు, వనరులను అర్థవంతమైన సేవకు వినియోగించాలని సూచించారు. ఇతరుల అభిప్రాయాలను స్వీకరించడం, నిరంతరం నేర్చుకోవడం సమర్థ నాయకత్వానికి అవసరమన్నారు.

పనులను వేగంగా పూర్తిచేయడమే వ్యక్తిగత సమర్థత కాదని, ఇతరుల జీవితాల్లో సానుకూల మార్పునకు తోడ్పడటం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడమే నాయకత్వానికి నిజమైన కొలమానమని తెలిపారు.

సమావేశంలో 80 మందికి పైగా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనుభవాలు, ఉత్తమ విధానాల మార్పిడిని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాల శ్రేణిని కొనసాగించనున్నట్లు విభాగం తెలిపింది.

ఈ20 పెట్రోల్ నాణ్యత ప్రమాణాలకు అనుగుణమే: కేంద్రం

27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 893 నమూనాల పరీక్షలు
కర్ణాటక నివేదికలపై సంయుక్త నమూనా సేకరణ, స్వతంత్ర పరీక్షలకు చమురు సంస్థల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

ప్రభుత్వరంగ చమురు మార్కెటింగ్ సంస్థలు సరఫరా చేస్తున్న ఈ20 పెట్రోల్ నిర్దేశిత నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉందని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వశాఖ తెలిపింది. దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి సేకరించిన 893 నమూనాల్లో ఇథనాల్ శాతం అనుమతించిన 19--21 శాతం పరిధిలోనే ఉన్నట్లు వెల్లడించింది.

కర్ణాటకలోని కొన్ని పెట్రోల్ బంకుల్లో ఇథనాల్ శాతం 26--31 మధ్య ఉన్నట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో కేంద్రం ఈ వివరణ ఇచ్చింది. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం సంస్థలు నిర్వహించిన పరీక్షల్లో కర్ణాటకకు చెందిన మొత్తం 56 నమూనాలు కూడా ఐఎస్ 17021 ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని పేర్కొంది. వీటిలో ఇథనాల్ శాతం 19--20 మధ్య, సగటున 19.30 శాతంగా నమోదైనట్లు తెలిపింది.

కర్ణాటకలో అక్టోబర్‌లో చేపట్టిన నమూనాల సేకరణ, పరీక్షల విధానంపై చమురు సంస్థలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. సంబంధిత పరీక్షా నివేదికల్లో అనుసరించిన ప్రామాణిక పద్ధతి, నమూనాల తయారీ, ప్రమాణీకరణకు సంబంధించిన పూర్తి సాంకేతిక వివరాలు లేవని పేర్కొన్నాయి. దీంతో వెల్లడించిన అధిక ఇథనాల్ స్థాయిలను స్వతంత్రంగా నిర్ధారించలేమని తెలిపాయి. బంకులవారీ నివేదికలు, నమూనాల సేకరణ పత్రాలు, పునఃపరీక్షకు అవసరమైన నమూనాలను అందించాలని కోరాయి.

ఇథనాల్ కలపడం స్వయంచాలక, నియంత్రిత వ్యవస్థల ద్వారా జరుగుతుందని మంత్రిత్వశాఖ వివరించింది. రాష్ట్ర ప్రభుత్వం, చమురు సంస్థల ప్రతినిధుల సమక్షంలో సంయుక్తంగా నమూనాలు సేకరించి, అధీకృత ప్రయోగశాలలో నిర్దేశిత పద్ధతులతో పరీక్షించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.

ఈ20 వల్ల దేశవ్యాప్తంగా అన్ని వాహనాల్లో ఒకే స్థాయిలో మైలేజీ తగ్గుతుందనే అంచనా శాస్త్రీయంగా సమర్థనీయం కాదని పేర్కొంది. సాంకేతిక అధ్యయనాల ప్రకారం ఈ20కు అనుగుణంగా సర్దుబాటు చేసిన వాహనాల్లో సుమారు 1--2 శాతం, కొన్ని ఇతర వాహనాల్లో వాటి రకం, సర్దుబాటును బట్టి 3--6 శాతం వరకు మైలేజీ తగ్గవచ్చని వివరించింది. 2014--15 నుంచి ఇథనాల్ మిశ్రమ కార్యక్రమంతో రూ.1.97 లక్షల కోట్లకు పైగా విదేశీ మారకద్రవ్యం ఆదా అయిందని, రైతులకు రూ.1.66 లక్షల కోట్లకు పైగా చెల్లింపులు జరిగాయని కేంద్రం వెల్లడించింది. వినియోగదారులకు నాణ్యమైన ఇంధన సరఫరా, ప్రమాణాల అమలు, పారదర్శక పరీక్షలకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చంది.

6 విజయవంతం

2.36 లక్షల ఫిర్యాదుల పరిష్కారం.. నిర్దేశిత లక్ష్యాలకు మించి ఫలితాలు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, కార్యాలయాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణలో నిర్దేశిత లక్ష్యాలను అధిగమిస్తూ ప్రత్యేక కార్యక్రమం--6ను విజయవంతంగా పూర్తిచేసినట్లు ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) తెలిపింది. అక్టోబర్ నెలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యాలయం, శిక్షణ అకాడమీలు, 21 జోనల్ కార్యాలయాలు, ప్రాంతీయ, జిల్లా కార్యాలయాలు పాల్గొన్నాయి.మొత్తం 2.05 లక్షల ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకోగా, 2,36,021 ఫిర్యాదులను పరిష్కరించినట్లు సంస్థ వెల్లడించింది. ఇది లక్ష్యం కంటే 15.1 శాతం అధికమని పేర్కొంది. వీటిలో ఈపీఎఫ్‌ఐజీఎంఎస్ ద్వారా 2,02,984, సీపీజీఆర్ఏఎంఎస్ ద్వారా 33,037 ఫిర్యాదులను పరిష్కరించింది. అదనంగా 10,343 అప్పీళ్లు, ప్రధానమంత్రి కార్యాలయ ప్రజా ఫిర్యాదుల విభాగానికి సంబంధించిన 758 వినతులను పరిష్కరించింది. అలాగే 36 వీఐపీ సూచనలు, రెండు పార్లమెంటరీ హామీలకు సంబంధించిన లక్ష్యాలను పూర్తిచేసింది.

పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగంగా 598 ప్రదేశాలను శుభ్రపరిచారు. కార్యాలయాల సుందరీకరణ, మొక్కల పెంపకం, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. నిరుపయోగ సామగ్రి తొలగింపు తదితర చర్యలతో మొత్తం 68,178 చదరపు అడుగుల స్థలాన్ని అందుబాటులోకి తెచ్చారు.

రికార్డుల నిర్వహణలో 41,875 భౌతిక దస్త్రాలను సమీక్షించి, 1,383 దస్త్రాలను జాతీయ ఆర్కైవ్స్‌కు బదిలీ చేశారు. తొలగింపునకు 517 దస్త్రాలను గుర్తించగా, 342 దస్త్రాలను తొలగించారు. అదేవిధంగా 8,355 ఈ--ఫైళ్లను సమీక్షించి, 3,106 ఫైళ్లను ముగించారు.

ఫిర్యాదుల పరిష్కారం అనంతరం సంబంధిత వినతిదారుల నుంచి ఫోన్ ద్వారా అభిప్రాయాలు సేకరించినట్లు ఈపీఎఫ్‌వో తెలిపింది. అధికశాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారని పేర్కొంది. ప్రజలకు సకాలంలో నాణ్యమైన సేవలు అందించడం, పారదర్శకత, పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడంలో ఈ కార్యక్రమం దోహదపడిందని వెల్లడించింది.

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజాపాలన ప్రభుత్వం: మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్‌లోని 12వ వార్డులో ఘనంగా 'మన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలు.. లబ్ధిదారుల ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి సంబరాలు



హుస్నాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

దశాబ్ద కాలంగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల కలను ప్రజాపాలన ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సాకారం చేస్తోందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని 12వ వార్డుకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పొన్నం కోమల--సమ్మయ్య ముదిరాజ్ దంపతుల నివాసంలో శుక్రవారం 'మన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొని లబ్ధిదారుల కుటుంబంతో దీపావళి సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా కోమల--సమ్మయ్య దంపతులకు నూతన వస్త్రాలు అందించి, స్వీట్లు తినిపించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి ఇంటి ఆవరణలో బాణసంచా కాల్చి కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. దశాబ్ద కాలంగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేదల కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు నిండుతున్నాయని పేర్కొన్నారు. సొంతింటిలో దీపావళి జరుపుకుంటున్న లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

హుస్నాబాద్ నియోజకవర్గానికి మొదటి దశలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 2,500కు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు. 500 గుడిసెల స్థానంలో కొత్త ఇళ్ల నిర్మాణానికి, మధ్యలో నిలిచిపోయిన మరో 500 ఇళ్లకు, రెండో దశలో అదనంగా 1,000 ఇళ్లకు మంజూరు లభించిందని వివరించారు.

ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. రెండో దశలో మంజూరైన ఇళ్లకు సంబంధించి వారం, పది రోజుల్లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పటికే రూఫ్ లెవల్‌కు చేరుకున్న లబ్ధిదారులు నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.

హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులు దీపావళి వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ తమ సొంతింట్లో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పదేళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల నెరవేరడం ఆయా కుటుంబాలకు ఎంతో సంతోషకరమైన విషయమన్నారు.

ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు పొన్నం కోమల--సమ్మయ్య దంపతులు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని తెలిపారు. ఈ ఏడాది సొంతింట్లో దీపావళి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపుదాం: ఓం బిర్లా

దీపావళి, గోవర్ధన పూజ, భాయ్ దూజ్ శుభాకాంక్షలు తెలిపిన లోక్‌సభ స్పీకర్

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

దీపావళి పర్వదినం సందర్భంగా ఇతరుల జీవితాల్లో ఆశ, విశ్వాసం, ఆనందాల వెలుగులు నింపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పిలుపునిచ్చారు. దేశ ప్రజలకు దీపావళి, గోవర్ధన పూజ, భాయ్ దూజ్ పండుగల శుభాకాంక్షలు తెలిపారు.

దీపావళి కేవలం దీపాలు వెలిగించి సంబరాలు చేసుకునే పండుగ మాత్రమే కాదని, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలిచి సంతోషాన్ని పంచుకునే అవకాశమని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు. దీపం తాను వెలుగుతూ పరిసరాలకు కాంతిని పంచినట్లే, మన ఆనందం ఇతరుల జీవితాల్లోనూ సంతోషాన్ని నింపాలని సూచించారు.మన కుటుంబాలతోపాటు ఆర్థిక, ఇతర ఇబ్బందులతో పండుగ ఆనందాలకు దూరమైన వారి ముఖాల్లో చిరునవ్వులు తీసుకురావాలని కోరారు. అవసరంలో ఉన్నవారికి సహాయం చేస్తూ సమాజంలో ప్రేమ, సామరస్యం, పరస్పర సహకారాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. మన చుట్టూ ఎవరూ ఒంటరితనం, నిరాదరణకు గురికాకుండా చూసినప్పుడే దీపావళికి నిజమైన సార్థకత లభిస్తుందని తెలిపారు.

దేశ సరిహద్దులను కాపాడుతున్న వీర సైనికులు, అన్నదాతలు, దేశ నిర్మాణంలో నిమగ్నమైన కార్మికులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్మీదేవి అనుగ్రహంతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రైతుల జీవితాలు సమృద్ధిగా ఉండాలని, యువతకు కొత్త అవకాశాలు లభించాలని, వ్యాపార, పారిశ్రామిక రంగాలు పురోగమిస్తూ భారత్ ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం కావాలని ఓం బిర్లా అభిలషించారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం

మన సంస్కృతి.. మన గర్వం..

12

ఆదివారం నవంబర్ 08, 2026

www.trinetnews.com

తెలంగాణ సంస్కృతి వైవిధ్యం ముందు తరాలకు అందించాలి

సాహితీ అకాడమీ పూర్వ చైర్మన్ జూలూరి

హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్, నవంబరు 7:

తెలంగాణ సంస్కృతిలో వైవిధ్యం ఉందని బతుకమ్మ బోనాలు వంటి ప్రత్యేకత లు ఉన్నాయని వాటిని ముందు తరాలకు అందించాలనీ సాహిత్య అకాడమీ పూర్వ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్ చెప్పారు శ్రీ త్యాగరాయ గానసభ లోని గుండవరపు హనుమంత రావు కళా వేదిక పై ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ ద్వావనపల్లి సత్యనారాయణ రచించిన తెలంగాణ దీపావళి ట్రైబల్ రూరల్ అండ్ టౌన్ ట్రెడిషన్స్ ఆంగ్ల గ్రంథం ఆవిష్కరణ సభ గాన సభ నిర్వహణలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో జరిగింది జూలూరి గౌరీ శంకర్ గ్రంథ ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ దీపావళి పండుగ లోని పౌరాణిక కథను గిరిజనులు వారి సంప్రదాయం లో దీపావళి కి వున్న ప్రాధాన్యత నగర ప్రజలు జరుపుకునే విధానం సవివరం గా సంపుటి లో తెలిపారు అని చెప్పారు ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ చరిత్ర కారుడు అడపా సత్యనారాయణ మాట్లాడుతూ గ్రంథం లో ఉన్న నాలుగు అధ్యాయాలు గ్రామీణ పట్టణ గిరిజన ప్రాంతాల్లో దీపావళి



పండుగ వైవిధ్యం గా జరుపుకునే విధానం తెలిపారు సాహితీ వేత్త సంఘనభట్ల సత్యనారాయణ మాట్లాడుతూ గోండులు గుస్సాడి దండారి నృత్య విశిష్టత ను సంపుటి లో తెలిపారు గిరిజన కళా వైభవం సామూహిక జీవన విధానం పరిరక్షణ కోసం సంపుటి లో తెలిపారు అని చెప్పారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి మాట్లాడుతూ గాన సభ నిర్వహణలో గ్రంధ ఆవిష్కరణ ను తాము ప్రకటించిన విధం గా ప్రారంభించామని చెప్పారు వేదిక పై హరి హర కళా ఫౌండేషన్ మారగాని శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు

నైనీ గని నుంచి బొగ్గు

అధికోత్పత్తికి అన్ని రకాల చర్యలు

ఎల్ నినో నేపథ్యంలో రోజుకు కనీసం 20 వేల టన్నుల బొగ్గు తెలంగాణకు రవాణా జరపాలి

సింగరేణి సిఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాలు



సింగరేణి భవన్, ట్రైనెట్ న్యూస్ నవంబర్ 07:

ఒడిశా రాష్ట్రంలోని నైని బొగ్గు బ్లాక్ నుండి ఏడాదికి నిర్దేశించుకున్న లక్ష్యాల మేర బొగ్గు అధికోత్పత్తి సాధించడం కోసం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఓవర్ బర్డెన్ తొలగింపును పెంచాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆయన నైనీ గని పై సంస్థ డైరెక్టర్లు మరియు సంబంధిత జనరల్ మేనేజర్లతో ప్రత్యేక సమీక్షా నిర్వహించారు.

ఎల్ నినో నేపథ్యంలో రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం నైనీగని నుండి రోజుకు కనీసం 20వేల టన్నులకు పైగా బొగ్గు సరఫరా చేయాల్సిన అవసరం ఉందని, ఈ నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా జరపడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఓవర్ బర్డెన్ తొలగింపును పెంచడం వల్ల ఎక్కువ బొగ్గును ఉత్పత్తి చేసే అవకాశం ఉంది కనుక ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

ఈ సందర్భంగా నైనీ గని జనరల్ మేనేజర్ శ్రీ బైద్య ప్రస్తుతం గనిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు తదితర అంశాలను వివరించారు. బొగ్గు రవాణా సజావుగా సాగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా చైర్మన్ కోరారు. ఈ సమీక్ష కార్యక్రమంలో డైరెక్టర్ టఆపరేషన్స్ఱ ఎల్వి సూర్యనారాయణ, డైరెక్టర్ టప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ఱ కె వెంకటేశ్వర్లు, డైరెక్టర్ టపర్సనల్ మరియు ఫైనాన్స్ఱ గౌతమ్ పొట్రు, డైరెక్టర్ టఈ అండ్ ఎంఱ, ఎం తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ బి వెంకన్న, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ తాడబోయిన శ్రీనివాస్ జనరల్ మేనేజర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ శ్రీ దేవేందర్ ఇంకా వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

అత్యున్నత సన్నద్ధతతో భద్రతా సవాళ్లను ఎదుర్కోవాలి

సైబర్ భద్రత, సమాచార విశ్వసనీయతపై దృష్టి

పెట్టాలి: రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

కొత్తగా ఉద్భవిస్తున్న భద్రతా ముప్పులను సమర్థంగా ఎదుర్కొనేందుకు రక్షణ దళాలు అత్యున్నత స్థాయి కార్యాచరణ సన్నద్ధతను కొనసాగించాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. కార్యాచరణ పరిధిలోని పరిస్థితులపై అవగాహన, సైబర్ దాడులను తట్టుకునే సామర్థ్యం, సమాచార విశ్వసనీయతను బలోపేతం చేసుకోవాలని సూచించారు. దీపావళి సందర్భంగా శనివారం పశ్చిమ బెంగాల్‌లోని బాగ్‌డోగ్రా వైమానిక స్థావరంలో వాయుసేన సిబ్బందితో ఆయన ముఖాముఖి నిర్వహించారు.భద్రతా పరిస్థితులు మరింత సంక్లిష్టంగా మారుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. యుద్ధం సరిహద్దుల్లో సంప్రదాయ పోరాటాలకే పరిమితం కాకుండా పరోక్ష దాడులు, సైబర్ దాడులు, డ్రోన్ల సమూహాలు, సమాచార యుద్ధం వంటి రూపాలకు విస్తరించిందన్నారు. ప్రత్యర్థులు నేరుగా తలపడకుండా సామాజిక మాధ్యమాల్లో తప్పుదోవ పట్టించే సమాచారాన్ని



వ్యాప్తి చేసి ప్రజలు, సైనికుల్లో అనుమానాలు సృష్టించేందుకు ప్రయత్నించవచ్చని హెచ్చరించారు.

ఈశాన్య భారత భద్రతలో బాగ్‌డోగ్రా వ్యూహాత్మకంగా కీలక ప్రాంతమని రాజ్‌నాథ్ తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వాయుసేన సిబ్బంది తూర్పు ప్రాంత రక్షణకు పటిష్ఠ కవచంగా నిలుస్తున్నారని కొనియాడారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా క్రమశిక్షణ, ధైర్యం, సంయమనం అత్యవసరమన్నారు. స్థానిక ప్రజలతో సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడం ద్వారా ప్రత్యర్థుల కుట్రలను బలహీనపరచవచ్చని సూచించారు.

ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో దేశీయ అంకుర సంస్థలు, పరిశ్రమలు డ్రోన్లు, యాంటీ డ్రోన్ వ్యవస్థలు, అధునాతన సైనిక పరికరాల అభివృద్ధిలో భాగస్వాములవుతున్నాయని తెలిపారు. స్వదేశీ సాంకేతికతను స్వీకరిస్తూ డ్రోన్ నిర్వహణ, సైబర్ భద్రతలో కొత్త నైపుణ్యాలను పెంపొందించుకుంటున్న రక్షణ దళాలను అభినందించారు.

అగ్నివీరులకు 'సెకండ్ టూర్ ఆఫ్ డ్యూటీ'కి మంత్రివర్గం ఆమోదం తెలపడం ముఖ్యమైన దీపావళి కానుకగా మంత్రి అభివర్ణించారు. రెండేళ్ల అదనపు సేవాకాలం పూర్తయిన తర్వాత ఆసక్తి, నిర్దేశిత ఎంపిక ప్రమాణాలకు లోబడి రెగ్యులర్ సైనికులుగా చేరేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.

వాయుసేన సిబ్బందికి, వారి కుటుంబాలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన రాజ్‌నాథ్.. దేశ భద్రత కోసం వారు చేస్తున్న త్యాగాలకు కృతజ్ఞతలు తెలిపారు. సైనికుల కుటుంబాల సంక్షేమానికి దేశం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వాయుసేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అశుతోష్ దీక్షిత్, బాగ్‌డోగ్రా వైమానిక స్థావర అధిపతి ఎయిర్ కమోడోర్ మనీష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ ముఠాల మూలాలపై దాడి చేయాలి: అమిత్ షా

సరిహద్దు, తీర భద్రత బలోపేతం.. సైబర్ నేరాల

నియంత్రణకు ఆదేశాలు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై చర్యలు చిన్నస్థాయి విక్రేతలకే పరిమితం కాకుండా మొత్తం నెట్‌వర్క్, ప్రధాన సూత్రధారులను లక్ష్యంగా చేసుకోవాలని కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా ఆదేశించారు. ఆర్థిక దర్యాప్తులకు ప్రాధాన్యం ఇచ్చి అక్రమ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. శనివారం అహ్మదాబాద్‌లో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో గుజరాత్ శాంతిభద్రతలు, అంతర్గత భద్రతా పరిస్థితిని సమీక్షించారు.

పాకిస్థాన్‌తో అంతర్జాతీయ సరిహద్దు, దాదాపు 2,340 కిలోమీటర్ల తీరప్రాంతం ఉన్న గుజరాత్‌లో నిఘాను మరింత పటిష్ఠం చేయాలని అమిత్ షా పేర్కొన్నారు. సరిహద్దు భద్రతా దళం, రాష్ట్ర పోలీసులు, తీర రక్షక దళం, కేంద్ర సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

కొత్త నేర చట్టాల అమలులో రాష్ట్ర పనితీరును



అభినందించారు. పెండింగ్‌లో ఉన్న 25 వేలకు పైగా ఫోరెన్సిక్ కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. సైబర్ నేరాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఎస్4సీ, 1930 హెల్ప్‌లైన్ సామర్థ్యాన్ని పెంచాలని తెలిపారు.

ఉగ్రవాద నిరోధక సంస్థలను బలోపేతం చేయడంతోపాటు దేశంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులను గుర్తించి, చట్టప్రకారం స్వదేశాలకు పంపే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రత్యేక చర్యల్లో భాగంగా 2,412 మంది అక్రమ విదేశీయులను వెనక్కి పంపిన చర్యలను అభినందించారు.

విపత్తు నిర్వహణ, అగ్నిమాపక భద్రత, అహ్మదాబాద్ పట్టణ వరద నిర్వహణ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. శత్రు ఆస్తుల సర్వే, పరిష్కార ప్రక్రియపైనా దృష్టి సారించాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర సంస్థలు నిర్దేశిత లక్ష్యాల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. సురక్షితమైన, అభివృద్ధి చెందిన, మాదకద్రవ్య రహిత గుజరాత్ ద్వారా భద్రమైన భారత్ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

సమావేశంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఉపముఖ్యమంత్రి హర్ష్ సంఘవీ, కేంద్ర హోంశాఖ కార్యదర్శి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు.. చైర్మన్లతో పాటు డైరెక్టర్ పదవులూ భర్తీ చేస్తాం: మహేష్ గౌడ్

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:



రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు జరుగుతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ వెల్లడించారు. చైర్మన్ల పదవులతో పాటు వివిధ సంస్థల్లో డైరెక్టర్ పోస్టులను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు పదవుల కేటాయింపు అంశంపై కసరత్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.పార్టీలో జరుగుతున్న పరిణామాలు, నాయకుల పనితీరు, పార్టీ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన పూర్తి నివేదికను అధిష్టానానికి అందించినట్లు మహేష్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానం గతంలో మాదిరిగా కాకుండా పార్టీ వ్యవహారాలపై మరింత నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తోందని చెప్పారు. నాయకుల పనితీరును అంచనా వేయడానికి ఏఐసీసీలో ప్రత్యేక వ్యవస్థ పనిచేస్తోందని వెల్లడించారు.

పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన నివేదికలు మూడు రోజుల పాటు ఢిల్లీకి వెళ్లకపోయినా వెంటనే సందేశాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దీన్ని బట్టి పార్టీ కార్యక్రమాలు, నాయకుల పనితీరుపై అధిష్టానం ఎంతటి నిశిత పర్యవేక్షణ చేస్తోందో అర్థమవుతోందన్నారు.

ఇక గవర్నర్ కోటాలో భర్తీ చేయాల్సిన ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై ఇప్పటివరకు ఎలాంటి చర్చ జరగలేదని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీ స్థానాల గెలుపు కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా అందరూ కలిసి కార్యాచరణ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, పార్టీ వ్యవహారాలపై అధిష్టానం పర్యవేక్షణ వంటి అంశాలపై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ప్రధాన సూత్రధారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆసుపత్రులపై కేసులు నమోదు చేయకపోవడంపై మహిళా కమిషన్ ఆగ్రహం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,

నవంబర్ 7: నిరుపేద మహిళల నుంచి అక్రమంగా అండాలు సేకరిస్తున్న వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆసుపత్రులు, ఐవీఎఫ్ కేంద్రాలు, ల్యాబ్‌లపై చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యంపై తెలంగాణ మహిళా కమిషన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కేవలం కొంతమంది ఏజెంట్లపైనే కేసులు నమోదు చేసి, ఈ వ్యవహారంలో ప్రధాన సూత్రధారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆసుపత్రులు, ఫర్టిలిటీ కేంద్రాలపై కేసులు నమోదు చేయకుండా జాప్యం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు శనివారం సంబంధిత అధికారుల తీరుపై కమిషన్ తీవ్రంగా స్పందించింది.ఈ అక్రమ అండాల సేకరణ వ్యవహారంలో బాధిత మహిళలను మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద పరామర్శించిన సందర్భంగా పలు ఆసుపత్రులు, ఫర్టిలిటీ కేంద్రాల పేర్లను బాధితులు ప్రస్తావిస్తూ ఫిర్యాదు చేసినట్లు కమిషన్ వెల్లడించింది.

ఇందిరా ఐవీఎఫ్ సెంటర్, నర్మద ఫర్టిలిటీ సెంటర్, ఓయాసిస్ ఫర్టిలిటీ సెంటర్, సద్గురు ఏఆర్టీ సెంటర్, పద్మజ ఫర్టిలిటీ సెంటర్లతో పాటు డాక్టర్ హుస్సేన్ పేరును కూడా బాధితులు ప్రస్తావించినట్లు తెలిపింది. అయితే, ఇప్పటివరకు డాక్టర్ హుస్సేన్ ఆచూకీ గుర్తించకపోవడం, కనీసం ఆయనపై కేసు కూడా నమోదు చేయకపోవడంపై మహిళా కమిషన్ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.

ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆసుపత్రులు, ఐవీఎఫ్ కేంద్రాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సంబంధిత అధికారులను మహిళా కమిషన్ ఆదేశించింది. అయినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు కనీసం విచారణ కూడా ప్రారంభించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.

కేవలం ఏజెంట్లపై చర్యలు తీసుకుని చేతులు దులుపుకోవడం సరికాదని, ఈ వ్యవహారంలో ఆసుపత్రులు, ల్యాబ్‌ల పాత్రపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని స్పష్టం చేసింది. మహిళల శారీరక స్వేచ్ఛ, ఆత్మగౌరవం, ఆరోగ్యానికి భంగం కలిగించే విధంగా అక్రమాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని మహిళా కమిషన్ హెచ్చరించింది. ఈ వ్యవహారంలో ఎంతటి వారు ఉన్నా, వారిపై కేసులు నమోదు చేయకుండా అధికారులు జాప్యం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది.

బాధిత మహిళలకు న్యాయం జరిగేలా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆసుపత్రులు, ఫర్టిలిటీ కేంద్రాలు, ల్యాబ్‌లపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్ సంబంధిత అధికారులను మరోసారి ఆదేశించింది.

దేశ ప్రజలకు రాష్ట్రపతి దీపావళి శుభాకాంక్షలు

పర్యావరణ పరిరక్షణ, సామరస్యంతో పండుగ జరుపుకోవాలని పిలుపు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని దేశవిదేశాల్లో నివసిస్తున్న భారతీయులందరికీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పౌరుడూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలతో జీవించాలని ఆకాంక్షించారు.రావణుడిపై విజయం సాధించిన అనంతరం శ్రీరాముడు అయోధ్యకు తిరిగివచ్చిన సందర్భంగా ప్రజలు దీపాలు వెలిగించి ఆనందోత్సవాలు జరుపుకొన్నారని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. దీపావళికి ఈ ఘట్టం సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని చేకూర్చిందని, రామరాజ్య శుభారంభానికి కూడా ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.ప్రతికూల ధోరణులపై సద్గుణాల విజయాన్ని, కష్టాల ముగింపును, ఆనందమయమైన సుసంపన్న జీవన ప్రారంభాన్ని దీపావళి సూచిస్తుందని పేర్కొన్నారు. శుభారంభాలు, క్షేమం కోసం గణేశుడిని, సంపదల కోసం మహాలక్ష్మిని పూజిస్తూ అందరి సంతోషాన్ని కోరుకుంటారని వివరించారు.పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, సామరస్యంతో జీవించాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. భారతీయ విలువల మార్గదర్శకత్వంలో దేశభక్తి కలిగిన యువత వికసిత్ భారత్ నిర్మాణంలో ఉత్సాహంగా భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

ఉక్కు మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యక్రమం--6 విజయవంతం

17,107 పాత దస్త్రాల తొలగింపు..

17,501 చదరపు అడుగుల స్థలం

అందుబాటులోకి

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 7:

పెండింగ్ అంశాల పరిష్కారం, కార్యాలయాల పరిశుభ్రత, పరిపాలనా సామర్థ్యం పెంపు లక్ష్యంగా చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం--6ను విజయవంతంగా పూర్తిచేసినట్లు కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ తెలిపింది. అక్టోబర్ 2 నుంచి 31 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రిత్వశాఖతోపాటు దాని పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు చురుగ్గా పాల్గొన్నాయి. ప్రజా ఫిర్యాదులు, అప్పీళ్ల పరిష్కారానికి నిర్దేశించిన లక్ష్యాలను వందశాతం సాధించినట్లు వెల్లడించింది. మొత్తం 21,164 భౌతిక దస్త్రాలను సమీక్షించి లక్ష్యంలో 101 శాతం పురోగతి నమోదు చేసింది. అవసరం లేని 17,107 దస్త్రాలను తొలగించింది.

నిర్దేశించిన మొత్తం 301 పరిశుభ్రత కార్యక్రమాలను పూర్తిచేసింది. తుక్కు సామగ్రి, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, నిరుపయోగ దస్త్రాల తొలగింపుతో సుమారు 17,501 చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని అందుబాటులోకి తెచ్చింది.ఎంపీలు, ప్రధానమంత్రి కార్యాలయం, వీఐపీలు, మంత్రివర్గం, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన సూచనలు, సీపీజీఆర్‌ఏఎంఎస్ ఫిర్యాదులు తదితర పెండింగ్ అంశాల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించింది. పలు ప్రభుత్వరంగ సంస్థలు రికార్డుల నిర్వహణ, ఫిర్యాదుల పరిష్కారంలో వినూత్న విధానాలను అమలు చేశాయి. పారదర్శకత, సుపరిపాలన, సకాలంలో పెండింగ్ అంశాల పరిష్కారానికి కట్టుబడి ఉన్నట్లు ఉక్కు మంత్రిత్వశాఖ పేర్కొంది.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136